**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను .. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి .. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 26-08-2025 | సంపుటి : 11 | సంచిక : 200 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

## అమెరికాసుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య

## గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకుశ్రీకారం




అహ్మదాబాద్,ఆగస్ట్25: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్ లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటు-ందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టు-కునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు.కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు- వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.



# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

## చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం




అమరావతి,ఆగస్ట్25: వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు-చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు- చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు-చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

# జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

## ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే

## కేంద్రహోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,ఆగస్ట్25 ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్



ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుందని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని అమిత్ షా అన్నారు.ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు.

# ర్యాపిడో డ్రైవర్లుగా మహిళలు

## అభినందనలు తెలిపిన మంత్రి లోకేశ్

అమరావతి,ఆగస్ట్25: స్త్రీ శక్తి' ద్వారా ఉచిత బస్సు ప్రయాణ పథకం గొప్ప విజయమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మరోవైపు ర్యాపిడో భాగస్వామ్యంలో వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉపాధి కలగడం సంతోషమని చెప్పారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. రవాణా ప్రణాళిక (మొబిలిటీ-) అంటే కేవలం ప్రయాణం కాదు.. ఇది అవకాశం, గౌరవం అని పేర్కొన్నారు. ముమ్మాటికీ ఇది మంచి ప్రభుత్వమే అని వివరించారు. మహిళల ర్యాపిడో వాహనాల డ్రైవింగ్‌పై ఓ వీడియోను లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన నాదెండ్ల

## చౌకబియ్యం దుర్వినియోగం అరికడతామన్న మంత్రి

విజయవాడ,ఆగస్ట్25: ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి నాదెండంల మనోహర్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం అని అన్నారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునికీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటు-కు కార్యాచరణ తయారు చేస్తున్నాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.



# తిరుపతిని మెగాసిటీగా మార్చే యత్నం

## మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

తిరుపతి,ఆగస్ట్25:తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎపి పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ఎ÷-లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది.తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు- అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. టీ-డీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709

# గ్రామాల ఆదాయం గ్రామాభివృద్ధికే: మంత్రి నారాయణ

తిరుపతి, ఆగస్టు 25 గ్రామాల నుంచి వచ్చే ఆదాయాన్ని వాటి అభివృద్ధికే ఖర్చుపెట్టాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీలు, పట్టణాభివృద్ధి సంస్థలకు ఆ దిశగా ఆదేశాలు ఇచ్చామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి తరువాత తిరుపతి నగరపాలక సంస్థ, తుడా అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "గత వైసీపీ ప్రభుత్వం ప్రజావసరాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. పోతూపోతూ పది లక్షల కోట్ల అప్పు, 85 లక్షల టన్నుల చెత్త మిగిల్చి వెళ్లారు. చెత్త నిల్వల వలన ప్రజారోగ్యం దెబ్బతింటుందని ఎన్జీటీ, సుప్రీం కోర్టు అక్షింతలు వేసినప్పటికీ గత ప్రభుత్వానికి చలనం రాలేదు.




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబరు 2వ తేదీలోపు తొలగించాలని ఆదేశించారు. ఇప్పటికే 73 లక్షల టన్నుల చెత్త తొలగించాం. అదే విధంగా రాష్ట్రంలోని ఆరు కేంద్రాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాం.



# సంక్షేమ విద్యార్థులకు స్కార్ అండ

## ప్రతిభ చాటిన విద్యార్థులకు లక్ష చెక్కు

అమరావతి,ఆగస్ట్25: వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుందని.. మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయని చెప్పారు. ఐఐటీ-, నిట్, నీట్‌లో ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీఎం చంద్రబాబును సోమవారం కలిశారు. ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా సీఎం రూ.లక్ష చెక్కుతో పాటు జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ నీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ-, నిట్, నీట్‌లో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు- సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం, జ్ఞాపిక అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీ--నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు- చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలోని అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నానని సీఎం పేర్కొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 26-08-2025

## ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం!

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు.

## బెట్టింగ్ యాప్.. ఫస్ట్ వికెట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే

బెంగళూరు, ఆగస్టు 25 కళ్ళు చెదిరే నోట్ల కట్టలు. అన్ని 500 రూపాయలే. ఇదేదో మాఫియా వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్న డబ్బు కాదు. సంఘ విద్రోహ శక్తుల నుంచి స్వీకరించింది కాదు.. ఒక ఎమ్మెల్యే డెన్ నుంచి బయటికి లాగింది.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 కోట్లు.. మొత్తం నగదే. దీనికి తోడు ఆరు కోట్ల బంగారు ఆభరణాలు కూడా.. ఈ స్థాయిలో నగదు, బంగారం ఒక ఎమ్మెల్యే దగ్గర్నుంచి లభించింది. ఆ ఎమ్మెల్యే పేరు కేసి వీరేంద్ర పప్పీ.. అతడు కర్ణాటక కాంగ్రెస్ పార్టీ నుంచి గత ఎన్నికల్లో గెలిచాడు. మొదటినుంచి కూడా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహించడంలో పప్పీ సిద్ధహస్తుడు. సరిగ్గా నరేంద్ర మోడీ తీసుకొచ్చిన చట్టాన్ని నిన్ననే రాష్ట్రపతి ఆమోదించారు. ఆన్లైన్ బెట్టింగ్ బిల్లుపై సంతకం చేశారు. సంతకం చేయడం ఆలస్యం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ విరుచుకుపడింది. భారీ స్థాయి నెట్వర్క్ ను బద్దలు కొట్టింది.పప్పీ సిక్కిం లో అరెస్టయ్యారు. గత కొద్దిరోజులుగా కేంద్ర దర్యాప్తు సంస్థ విస్తృతంగా దేశవ్యాప్తంగా సోదాలు చేస్తోంది. ఇందులో భాగంగానే పప్పీ బాగోతం బయటపడింది. ఈ దర్యాప్తులో భారీగా అక్రమ నెట్వర్క్ బయటపడింది. దుబాయిలో అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న క్యాసినోలు.. గేమింగ్ కార్యకలాపాలు.. అక్రమ వ్యవహారాలు చాలావరకు బయటపడ్డాయి.. కేంద్ర దర్యాప్తు సంస్థ గత కొద్దిరోజులుగా సిక్కిం, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవా వంటి ప్రాంతాల్లో సిద్ధంగా దాడులు నిర్వహించింది. ముఖ్యంగా గోవాలోని పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ సెవెన్ క్యాసినో, బిగ్ డాడి క్యాసినో వంటి వాటిపై దాడులు చేసింది.. ఈ దాడుల్లో కేసి వీరేంద్ర బాగోతాలు బయటపడ్డాయి. అతడు కింగ్ 567, రాజా 567 వంటి బెట్టింగ్ వెబ్ సైట్ లు నిర్వహిస్తున్నాడు.తడు సోదరుడు తిప్పేస్వామి దుబాయ్ కేంద్రంగా కాల్ సెంటర్ సేవలు.. గేమింగ్ కార్యకలాపాలు.. ఇతర వ్యవహారాలకు సంబంధించిన సంస్థలను చూసుకుంటున్నాడు.. అధికారులు స్వాధీనం చేసుకున్న పన్నెండు కోట్ల నగదులో కోటి వరకు విదేశీ కరెన్సీ ఉంది.. ఆరు కోట్ల విలువైన బంగారు ఆభరణాలలో 10 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయి. విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి.. దీనికి తోడు ఎంజీఎం, బిల్లా జియో, మెట్రోపాలిటన్, మెరీనా, క్యాసినో జువెల్ వంటి అంతర్జాతీయ క్యాసినో మెంబర్షిప్ కార్డులు ఉన్నాయి. తాజ్, హయత్, దీ లీలా వంటి లగ్జరీ హోటల్లో మెంబర్షిప్ కార్డ్స్ లు కూడా ఉన్నాయి.అత్యధిక వ్యాల్యూ ఉన్న క్రెడిట్, డెబిట్ కార్డులు కూడా ఉన్నాయి. ఇంతే కాదు సిక్కిం రాజధాని గ్యాంగ్ టాక్ లో ఒక కాసినో ను లీజుకు తీసుకొని.. నడిపించే ప్రయత్నాలలో వీరేంద్ర ఉన్నట్టు తెలుస్తోంది. వీరేంద్రకు సోదరుడైన కేసీ నాగరాజ్, మేనల్లుడు పృథ్వీ ఎన్ రాజ్ కు సంబంధించిన 17 బ్యాంకు ఖాతాలను, రెండు లాకర్లను కేంద్ర దర్యాప్తు సంస్థ స్తంభింపజేసింది.. వారికి సంబంధించిన ఆస్తి పత్రాలను కూడా తమ స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేను సిక్కిం రాజధాని మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. విచారణ కోసం కర్ణాటక రాజధానికి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## కస్టమర్లకు టెలికాం ప్రొవైడర్ల షాక్...

ముంబై, ఆగస్టు 25, రోజులు పెరుగుతున్న కొద్ది ఇంటర్నెట్ ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు అతి తక్కువ ధరకే అన్లిమిటెడ్ డేటాను పొందిన వినియోగదారులు రానున్న రోజుల్లో ఎక్కువ ధర పెట్టి డేటాను వినియోగించే పరిస్థితి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొందరు టెలికాం నిపుణులు చెబుతున్నారు. రెండేళ్ల కింద ఉన్న టెలికాం ధరలకంటే ఇప్పుడు ఎక్కువగా పెరిగాయి. ఇప్పుడు మళ్లీ పెరిగే అవకాశం ఉందని తెలుస్తుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. త్వరలో జియో, ఎయిర్టెల్ రీఛార్జ్ ధరలు పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని ముఖ్యమైన ప్లాన్లను రద్దు చేశాయి. ఆ వివరాల్లోకి వెళితే..జియో మార్కెట్లోకి వచ్చినా కొత్తలో అతి తక్కువ ధరకే రీఛార్జ్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో చాలామంది ఇతర నెట్వర్క్ ఉన్నవారు జియో కి మారి తక్కువ ధరకే రీఛార్జ్ ను పొందారు. అయితే కొందరు ఎయిర్టెల్ నెట్వర్క్ ను కూడా వాడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతా నెట్వర్క్ లు అన్ని తగ్గిపోయి జియో, ఎయిర్టెల్ మధ్య పోటాపోటీ నెలకొంది. ధరలు సైతం ఈ రెండు నెట్వర్క్ లు సమానంగా పెంచుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఒక నెట్వర్క్ ధరలు పెంచితే.. మరో నెట్వర్క్ వినియోగదారులు మారేవారు. కానీ ఇప్పుడు సంస్థలు అన్నీ కలిసి ఒకేసారి ధరలు పెంచుతున్నాయి

## పదేళ్లలో 32 వేల కిలోల బంగారం సీజ్

ముంబై, ఆగస్టు 25, క్యలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది.. కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు?వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండకు సంబంధించిన లెక్కలను వెల్లడించింది. వేల కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారం?ప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారం?అక్షరాలా 31,772.34 కిలోలట..! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023?24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ?తాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.

ఏ సంవత్సరంలో ఎంత మొత్తంలో సీజ్ చేశారంటే

2015-16 ? 2,972.07 కిలోల గోల్డ్ సీజ్

2016?17 ? 1,520.24 కిలోలు

2017?18 ? 3,329.46 కిలోలు



2018?19 ? 4,292.29 కిలోలు స్వాధీనం

2019?20 ? 3,626.85 కిలోలు

2020?21 ? 1,944.39 కిలోల బంగారం

2021?22 ? 2,172.11 కిలోలు

2022?23 ? 4,342.85 కిలోలు

2023?24 ? 4,971.68 కిలోల గోల్డ్ సీజ్

2024?25 ? 2,600.40 కిలోల బంగారం సీజ్

బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి? 2015?16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016?17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017?18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018?19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019?20లో 4,784 కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020?21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది. 2021?22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022?23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023?24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024?25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## కోమటిరెడ్డి రహస్య సమావేశం...

### ఏం జరుగుతోంది...

హైదరాబాద్, ఆగస్టు 25, కాంగ్రెస్ అంటేనే కలహాల పార్టీ. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేరు. అనైక్యత కారణంగా పదేళ్లు తెలంగాణలో అధికారానికి దూరమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినా.. దానిని నిలబెట్టుకోవడం ఓ సవాల్‌గా మారింది. ఏడాదిపాటు పాలన సాఫీగా సాగింది. ఇప్పుడు అంతర్గత కలహాతో సతమతమవుతోంది. మంత్రివర్గ విస్తరణ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తికి కారణమైంది. అది క్రమంగా పార్టీ చీలికకు దారితీసే అవకాశం కనిపిస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా 25 మంది ఎమ్మెల్యేలతో రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం గురించి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం రేవంత్ రెడ్డికి చేరడంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపులకు దారితీసే అవకాశం ఉంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసంతృప్తితో ఉన్నారు. ఈ అసంతృప్తికి ప్రధాన కారణం మంత్రి పదవి రాకపోవడం. 2023లో రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి తిరిగి చేరినప్పుడు, మంత్రి పదవి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, 2023 డిసెంబర్‌లో, 2024 జూన్‌లో కేబినెట్ విస్తరణలో ఆయనకు అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో, రాజగోపాల్ రెడ్డి రేవంత్ రెడ్డి నాయకత్వ శైలిని, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, తీవ్ర విమర్శలు చేశారు. ఈ అసంతృప్తే రహస్య సమావేశానికి దారితీసినట్లు తెలుస్తోంది.రెండు రోజుల క్రితం జరిగిన ఈ రహస్య సమావేశంలో 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు సమాచారం. ఈ సమావేశం గురించి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం రేవంత్ రెడ్డికి చేరడంతో, పార్టీలో అప్రమత్తత నెలకొంది. రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు తెలుస్తోంది, ఇది పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారనే ఊహాగానాలకు దారితీస్తోంది. గతంలో కూడా కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. మరోవైపు రాజగోపాల్ రెడ్డి తన సోదరుడు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహాయం కూడా పొందలేకపోయారు, దీనివల్ల ఆయన అసంతృప్తి మరింత పెరిగినట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమైనట్లు వార్తలు రావడం, ఢిల్లీలో ఉన్నట్లు తెలియడం పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరుగుతున్నాయనే అనుమానాలను రేకెత్తిస్తోంది.ఈ రహస్య సమావేశం తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ సంక్షోభాన్ని సృష్టించే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి గతంలో బీజేపీలో చేరిన చరిత్ర ఉన్నందున, ఆయన మళ్లీ పార్టీ మారతారా అనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ఆయన తన నియోజకవర్గం మునుగోడు కోసం పోరాడుతానని, అవసరమైతే మళ్లీ రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళతానని పేర్కొన్నారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి సవాల్‌గా మారనున్నాయి. మరోవైపు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. కమిటీ చైర్మన్ మల్లు రవి, రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి, విషయాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.

## నోట్లో గుడ్డలు కుక్కి భర్తను చితక్కొటిన భార్య

**భార్య చేతిలో చావు దెబ్బలు తిన్న భర్త**

**భార్య దెబ్బలు తాళ్లలేక ఆసుపత్రి పాలైన గంగారాం**

సత్తుపల్లి.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజర్ పంచాయితీలోని జంగాల కాలానికి చెందిన 51 ఏళ్ల గంగారాం తన భార్య చేతిలో చావు దెబ్బలు తిన్నాడు. గంగారాం,లక్ష్మి ఇద్దరు దంపతులు జంగాల కాలనీ లో 35 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు.అయితే గంగారాం మద్యానికి బానిస కావటం తో గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.రెండు రోజుల క్రితం లక్ష్మి తనకు దెయ్యం పట్టింది అని పెద్ద పెద్దగా కేకలు వేస్తూ భర్త పడుకున్న సమయంలో నోటిలో గుడ్డలు కుక్కి చితక కొట్టింది.

## రేవంత్ కు లోకల్ సవాల్

హైదరాబాద్, ఆగస్టు 25, తెలంగాణ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారాయి. నిజానికి ఇరవై నెలల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరెండంగా చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అయితే అవి ఏ మేరకు ప్రజల్లో సంతృప్తి నిచ్చాయన్నది ఈ ఎన్నికల్లో తేలనుంది. ఎందుకంటే గ్రామ స్థాయిలోనూ, పట్టణ, నగర స్థాయిలో జరిగే ఎన్నికలు కావడంతో పాటు పార్టీ గుర్తు ఉన్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరగనుండటంతో ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ఇరవై నెలల పరిపాలనకు రెఫరెండంగానే భావించాలి. ఎవరు అవునన్నా... కాదన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఈ ఎన్నికలు ప్రజల మూడ్ ను తెలియజేయనున్నాయి.అందులోనూ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జాము నుంచి క్యూ లైన్ లో నించుని యూరియా బస్తాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఎవరు అవునన్నా కాదన్నా యూరియా కొరత త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రభావం చూపడం ఖాయంగా కనిపిస్తుంది. మరొకవైపు పాలన విషయంలోనూ ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందన్నది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం కావడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీవైపు చూడాల్సి వస్తుంది. అందుకే రేవంత్ రెడ్డి స్వేచ్ఛగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారందరికీ అందచేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని సొంత పార్టీ నేతలే బయటపెడుతున్నారు. రైతు భరోసా వంటి పథకాలు చేపట్టినా దానిపై యూరియా వచ్చి ఇబ్బందిపెట్టినట్లయింది. ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూల మైన కాలమేనని చెప్పాలి. పల్లె ప్రాంతాల్లో ఇలా ఉంటే హైదరాబాద్ వంటి నగరాల్లో హైడ్రా కూల్చి వేతలు రేవంత్ సర్కార్ పై కొంత మంది ప్రజల్లో అసంతృప్తి ఉంది. అదే సమయంలో మూసీ అభివృద్ధి పథకం కూడా హైదరాబాద్ దాని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల ఎఫెక్ట్ ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇక బీసీ రిజర్వేషన్లను చట్టపరంగా అమలు చేయకుండా పార్టీ పరంగా చేసి ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. కానీ బీసీలు ఎంత మేరకు కాంగ్రెస్ కు అండగా నిలబడతారన్నది మాత్రం సందేహమే. ఇక అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల మధ్య వైరుధ్యాలు, గ్రూపులు కూడా ఈ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించే అవకాశముంది. అందుకే రేవంత్ రెడ్డికి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు అంత సులువు కాదన్నది వాస్తవం. మరి గెలిచి పరువు నిలబెట్టుకుంటారా? ఓడి తమ పనితీరును ఇది అని చెప్పదలచుకున్నారా? అన్నది త్వరలోనే తెలియనుంది.42 శాతంపై ఏం చేద్దాంస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై మంత్రుల కమిటీ సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆదివారం ప్రజాభవన్‌లో జరిగిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరై, బీసీ రిజర్వే షన్ల అమలుపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై ప్రత్యేక కసరత్తు చేశారు.

# జూబ్లీ ఎన్నికలు లిట్మస్ టెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 25, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గెలిచి హైదరాబాద్ నగరంలో పార్టీ ఎమ్మెల్యే ఉండేలా ప్లాన్ చేసింది. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటు కూడా రాలేదు. అయితే తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం సీటు గెలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఫోకస్ పెట్టింది. ఉప ఎన్నికల్లో గెలిచి గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతుంది. అందుకే జూబ్లీ హిల్స్ ఎన్నికలలో నేడు గాంధీ భవన్ లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ లో కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది.... జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఈ ఎన్నికలో గెలిస్తే మంత్రి పదవి దక్కుతుందన్న భావన ఎక్కువగా కలగడంతో ఎక్కువ మంది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం సినిమా ఇండ్రస్ట్రీకి చేస్తున్న ప్రయోజనాలు, గద్దర్ అవార్డులు, కార్మికులు సమ్మెను పరిష్కరించడం వల్ల తమకు అక్కడ ఓట్లు పడతాయని భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు ఖాయమని భావించి పోటీకి సిద్ధమవుతున్నారు గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పటికే బయట నియోజకవర్గాల నుంచి వచ్చి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని వచ్చిన నేతలకు టిక్కెట్ దక్కదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడంతో లోకల్స్ కే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్ హస్తిన స్థాయిలో తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు అవకాశాలు ఎక్కువ అని అంటున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఉన్నాయంటున్నారు. అయితే సర్వే చేయించిన తర్వాత అభ్యర్థిని ఖరారు చేసేందుకు అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు అక్కడ తరచూపర్యటిస్తుండటం చేయాలని సమావేశం నిర్ణయించే అవకాశముంది.

# సొంత మీడియా దిశగా కవిత



హైదరాబాద్, ఆగస్టు 25, రాజకీయాలు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు వారు. సరిగ్గా ఇదే సమయానికి ఏడాది క్రితం కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల తారకరామారావు ఒక మాటగా, ఒక గొంతుకగా ఉండేవారు. కల్వకుంట్ల కవితను ఢిల్లీలో జైల్లో నుంచి బయటకు తీసుకురావడానికి కల్వకుంట్ల తారకరామారావు విశ్వ ప్రయత్నాలు చేశారు. రోజుల తరబడి హస్తినలో తిష్ట వేశారు. చివరికి కల్వకుంట్ల కవితను బయటికి తీసుకొచ్చారు. జైలు నుంచి బయటికి రాగానే కవిత తన సోదరుడికి రాఖీ కట్టారు. తమ ఇద్దరి మధ్య అనుబంధాన్ని చాటుకున్నారు. ఏమైందో తెలియదు.. ఏం జరిగిందో తెలియదు.. ఇద్దరి మధ్య విభేదాలు పెరిగిపోయాయి. అవి ఊహించని స్థాయికి చేరుకున్నాయి. వాస్తవానికి ఇటువంటి మనస్పర్ధలు గతంలో ఎన్నడు కూడా వారిద్దరి మధ్య రాలేదు. వచ్చే అవకాశాన్ని కూడా వారి తండ్రి కల్పించలేదు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య ఆగాధం మరింత పెరిగిపోయింది. అది పూడ్చలేని స్థాయికి చేరుకుంది.కల్వకుంట్ల కవితకు ఒకప్పుడు గులాబీ పార్టీ అనుకూల మీడియా విపరీతమైన ప్రాధాన్యమిచ్చేది. బీభత్సమైన స్పేస్ కల్పించేది. అప్పట్లో కేంద్ర దర్యాప్తు బృందం కవితను అరెస్ట్ చేసినప్పుడు గులాబీ మీడియా పతాక స్థాయి శీర్షికలతో వార్తలను ప్రచురించింది.. ప్రసారం కూడా చేసింది. అక్కడి దాకా ఎందుకు జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా కవితకు గులాబీ మీడియా విపరీతమైన స్పేస్ ఇచ్చింది. ఎప్పుడైతే తన రాజకీయ అడుగులకు కవిత అడ్డు తగులుతున్నారు అనుకున్నారో.. అప్పటినుంచి ఆమె పాత్ర నామ మాత్రమైపోయింది. ఆమెతో తండ్రి కూడా మాట్లాడటం లేదని తెలుస్తోంది. మరోవైపు గులాబీ మీడియా కూడా కవిత వార్తలకు ప్రయారిటీ ఇవ్వడం లేదు. ఇటీవల కవిత మీద ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గులాబీ పార్టీ నాయకులు స్పందించలేదు. చివరికి జాగృతి కార్యకర్తలే రంగంలోకి దిగి బీభత్సం సృష్టించారు. ఇంత జరిగినప్పటికీ గులాబీ మీడియా సింగిల్ కాలం వార్తను కూడా ఆమె కోణంలో ప్రచురించలేదు. ప్రసారం చేయలేదు.కవిత ప్రస్తుతం రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె కంటూ సొంత మీడియా ఉండాలని.. ఆమె వాదనను, ఆమె వార్తలను సమాజానికి చేరవేయాలంటే ఒక వ్యవస్థ ఉండాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.." గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బలమైన సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. మీడియా పరంగా కూడా ఆయనకు సపోర్ట్ ఉంది. ఆయన రాజకీయంగా ఎదగడానికి ఎంతో కొంత స్కోప్ ఉంది. అలాంటప్పుడు కవిత కూడా అటువంటి సోషల్ మీడియాను, మీడియాను ఏర్పరచుకోవాలి. అప్పుడే ఆమె కంటూ ప్రజల్లో మరింత గుర్తింపు లభిస్తుంది. ఇలానే ఆమె గనుక తన శైలి కొనసాగిస్తే ఇబ్బంది పడకతప్పదు. ఎందుకంటే సొంత మీడియా ఉంటేనే రాజకీయాలలో రాణించగలుగుతారు. లేకుంటే ఇబ్బంది పడక తప్పదని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత తనకంటూ సొంత మీడియాను ఏర్పాటు చేసుకునే దిశగా కవిత అడుగులు వేయాలని వారు గుర్తు చేస్తున్నారు.

# ఎట్టకేలకు మూసి ప్రక్షాళన నిధులు

హైదరాబాద్, ఆగస్టు 25, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా మూసీ నది ప్రక్షాళణకు తెలంగాణ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ క్రమంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుగాను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.1500 కోట్లలో ప్రస్తుతానికి రూ.375 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళనను ప్రతష్టాత్మకంగా తీసుకున్న సర్కార్ ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను ఇప్పటికే సంగ వరకు తొలగించింది. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. మూసీ ప్రక్షాళన కోసం రాష్ట్ర మంత్రులు, అధికారుల బృందం విదేశాలలో పర్యటించి అక్కడ నది మధ్య ఉన్న నగరాలను పరిశీలించడం తెలిసిందే. తాజాగా నిధుల విడుదలకు పరిపాలనా పరమైన నిర్ణయానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడంతో మూసీ ప్రక్షాళన మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.మూసీ నది సుందరీకరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.4,100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఆమోదం తెలపడం తెలిసిందే. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు రాష్ట్రానికి వచ్చిన ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంక్ బృందానికి మూసీ నది ప్రక్షాళనతో పాటుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న హరిత కర్యాక్రమాలు, పర్యావరణ కార్యక్రమాల గురించి సైతం వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల్ని అర్థం చేసుకున్న ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంకు మూసీ నది ప్రక్షాళనకు నిధులు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం మూసీ ప్రాజెక్టుకు రూ.375 కోట్లు విడుదల చేసింది.ఈ మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులో భాగంగా నదికి ఇరువైపులా రోడ్లతో పాటు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం ప్లాన్ చేసింది. మూసీ నదిలో వరద నీరుతో పాటు డ్రైనేజీ నీరును వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ విధానంలో మూసీ రివర్ ఫ్రండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూపకల్పన చేశారు.

# గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

## గోమాంగి మండల సాధన కమిటీ డిమాండ్

పాడేరు: ఆగస్టు25 అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారుమూల గ్రామాలైన, పెదబయులు మండలని కేంద్ర బిందువైన గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు నల్లంగి ఉమామహేశ్వరరావు, మండల సాధన సమితి సహాయ కార్యదర్శి కొమ్మ బాలరాజు, మండల సాధన సమితి ఉపాధ్యక్షులు కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గోమంగిని అనుకోనున్న సుమారు 20 పంచాయితీలకు సింగల్ ఫేస్ విద్యుత్తు లైన్ ఉండడంతో మారుమూల గ్రామాలలో నిత్యం విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా గోమాంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ కొన్నిసార్లు విద్యుత్ అంతరాయంతో కలుగుతుందని గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో విద్యుత్ లేక కొన్ని సందర్భాల్లో టార్చ్ లైట్లు తో డెలివరీ చేసిన పరిస్థితులు కూడా ఎదురయిందని, కూలర్ ఫ్రిజ్ లో ఉంచవలసిన మందులు నిల్వంచటంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఒక మినీ గురుకుల పాఠశాల కూడా అక్కడ ఉందని విద్యార్థులకు డిజిటల్ బోర్డులతో పాఠాలు చెప్పవలసి ఉన్నప్పటికీ విద్యుత్ సమస్య వల్ల కొన్నిసార్లు పాఠాలు బోధించే సమయంలో కూడా ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సింగల్ ఫేస్ లైన్లో మార్చటం వలన సుమారు 20 పంచాయతీలకు త్రీఫేస్ లైను వెళుతుందని, దీనిక అధికారులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే గోమంగిలో త్రీఫేస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి గోమంగినే విద్యుత్ సబ్ స్టేషన్ చేయాలని ఒక ప్రకటనలో వారి విజ్ఞప్తి చేశారు.పెదబయలు మండలంలో కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు తెలిసిందని. అది ఎక్కడ కట్టాలనేది అధికారులు సందిగ్ధంలో ఉన్నారు. అందుకనే గోమంగిలో విద్యుత్ సబ్ సబ్ స్టేషన్ కట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని చెప్పారు

# సూల్క్ బస్సు ఢీకొని వ్యక్తి మరణం

బాపట్ల :స్కూల్ బస్సు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు... బాపట్ల పట్టణంలోని సోమవారం ఉదయం నారాయణ స్కూల్ బస్సు వేగంగా దూసుకు వచ్చి బైక్ పై వెళుతున్న వ్యక్తిని ఢీ కొట్టింది ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నారాయణ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్య కారణంగా ఒక ఇంటిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటన జరిగిన వెంటనే స్కూల్ బస్సు డ్రైవర్ బస్సును అక్కడ వదిలేసి పారిపోయాడు. బాపట్ల పట్టణంలో నారాయణ స్కూల్ బస్సు లు వల్ల ట్రాఫిక్ అంతరాయం ప్రతిరోజు జరుగుతూనే ఉంది.. డ్రైవర్లు నిర్లక్ష్యంగానే ప్రజలతో గొడవ పడుతూ ప్రతిరోజు ఇదే తంతు. ఏమైనా అంటే మాది నారాయణ స్కూల్ అని అహంకారంగా జవాబు ఇచ్చే వారు. జిల్లాలో స్కూల్ ఫిట్నెస్ బస్సులు ఎన్ని ఉన్నాయి ఫిట్నెస్ లేని బస్సులు ఎన్ని ఉన్నాయని ఇంకా లెక్క తేలాల్సి ఉంది. ఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాపట్ల పట్టణ సీఐ పీ రాంబాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. స్కూల్ బస్సును స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు..

# కరీంనగర్ జిల్లా గంగాధరలో రెండో రోజు కాంగ్రెస్ జనహిత యాత్ర

కరీంనగర్‌కరీంనగర్ జిల్లా గంగాధరలో సోమవారం రెండో రోజు కాంగ్రెస్ జనహిత యాత్ర కొనసాగింది. గంగాధర లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో కాంగ్రెస్ శ్రమదానం చేపట్టింది. శ్రమదానం లో టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. హాస్టల్లో శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటి ఇంకుడు గుంత కాంగ్రెస్ శ్రేణులు నిర్మించారు.

# నిద్రపోతున్న అధికారులు

రంగారెడ్డి, ఆగస్టు 25, మున్సిపల్ స్థలం కాపాడటంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మనకెందుకులే అన్నట్లు చూసీచూడనట్లు మౌనం పా టించడం పట్ల స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది.వివరాల్లోకి వెళితే.. ఆదిభ ట్ల మున్సిపాలిటీ పరిధిలోనీ కొంగరకలాన్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ తో పాటు కే న్స్, ఫాక్స్ కాన్ వంటి ఇంటర్నేషనల్ కంపెనీల రాకతో ఈ ప్రాంతం భూముల ధరలకు రెక్కలొచ్చాయి. కొంగరకలాన్ సమీపంలోని శ్లోక కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు గతంలో మున్సిపాలిటీకి గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని ఆక్రమించి సీసీ రోడ్డుతో పాటు అక్రమంగా ప్ర హరి గోడను నిర్మించారు. ఇదంతా 388, 389, 390 సర్వే నెంబర్లు గల భూమిలో 668.31 గజాలు, అదేవిధంగా 680.03 గ జాలు ఈ రెండు కలిపి 1348.34 గజాల స్థ లాన్ని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021డిసెంబర్‌లో గిఫ్ట్‌డీడ్ చేశారు. 2021 నవంబర్ లో 726.93 గజాల స్థలాన్ని హెచ్ఎండీఏ కు మార్టిగేజ్ చేసి, 20 23 జూలై 1న హెచ్ఎండీఏ నుంచి రిలీజ్ చేశారు. అనంతరం 2023 సెప్టెంబర్ లో గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని కూడా కలిపి తన భా ర్య పిండి అర్చన పేరున లీజ్ డీడ్ చేశారు. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన 1348.34 స్థలం వి లువ సుమారుగా రూ.15 కోట్ల పైమాటే. అయినప్పటికీ మున్సిపల్ అధికారుల చర్య లు మాత్రం శూన్యం. కోట్ల స్థలం అన్యాక్రాం తం అవుతున్నా అధికారులపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారుల పూర్తిగా విఫలమవుతున్నారు. అక్రమం ఉన్న చోట అందినకాడికి దండుకుని, ఆ తర్వాత అక్రమం అని ఫిర్యాదులొస్తే అటువైపు కన్నెత్తి కూడా చూడరని స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన స్థలం అక్రమంగా సీసీ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మించడమే కాకుండా, శ్లోక యజమాని, తన భార్య పేరిట లీజ్ డీడ్ చేసి దీనిపై బ్యాంకు లోన్ సైతం పొందారు. ఇం త జరుగుతున్న మరి మున్సిపల్ అధికారు లు ఏం చేస్తున్నట్టు అనేది స్థానిక ప్రజలు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి ముసుగులో అక్రమాలను ప్రోత్సహించి మున్సిపా లిటీనీ అక్రమాలకు అడ్డాగా మార్చవద్దని స్థానికులు కోరుతున్నారు.

### కొండా సురేఖ ముఖ్యఅనుచరుడిపై వరుస పిర్యాదులు

గన్ మెన్ల తొలగింపు

వరంగల్ :మంత్రి కొండా సురేఖ ముఖ్య అనుచరుడు నవీన్ రాజ్ ఆడియో కాల్ లీక్ కలకలం రేపింది. లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ ఫిరోజ్ అలీకి ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేసి, నవీన్ రాజ్ బూతులు తిట్టాడు. గత మంగళవారం విధుల్లో ఉన్న హన్మకొండ సీఐపై దురుసుగా ప్రవర్తించాడు.

# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం

అదిలాబాద్, ఆగస్టు 25, రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎన్నికలు జరగడంతో అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది.గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో స్థానిక సంస్థలైన 400 గ్రామపంచాయతీలు 156 ఎంపీటీసీ స్థానాలు 18 జడ్పిటిసి స్థానాలు., మూడు మున్సిపాలిటీలు, 96 వార్డ్ కౌన్సిల్ స్థానాలు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు వీటన్నిటికీ నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కాగా జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ పాలకవర్గ ముగిసి ఏడాది దాటిపోయింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఈ ఎన్నికలు కావడంతో అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడుగా ప్రవర్తిస్తూ అన్ని జిల్లాల్లో మెజార్టీ స్థానాలు గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. ఆయా జిల్లాలకు జిల్లా ఇన్చార్జిల నియమించి సెట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ ఇన్చార్జిలు డిసిసి అధ్యక్షులు మండల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చర్యలు చేపట్టిందిరాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బీసీ కులగలను చేపట్టి 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తూ చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా అమలు అయ్యే అవకాశం లేదు.అయితే చట్టబద్ధత కాకపోయినప్పటికీ పార్టీ పరంగా బీసీలకు 42 సీట్లు కేటాయించి ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవాలని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం బీసీలకు అత్యధిక సీట్లు వస్తాయని ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో కొనసాగించిన రిజర్వేషన్లు అమలు చేస్తారా కొత్త రిజర్వేషన్లు మారుస్తారని అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియను పక్కకు పెట్టి బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు వ్యూహం పన్నుతున్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నిర్మల్ లో బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ముథోల్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ లో అధికార పార్టీ అభ్యర్థి వేడుమ బొజ్జు పటేల్ పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు.టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే పార్టీకి ఎమ్మెల్యేలు రాతి నెత్తిన లేకపోగా గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్ మొత్తం కాంగ్రెస్ బిజెపి వైపు మొగ్గు చూపడంతో కొందరు లీడర్లు మాత్రమే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఖానాపూర్ లో ఓడిపోయిన అభ్యర్థి జాన్సన్ నాయక్ నిర్మల్ లో మాజీ జెడ్పి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, ముథోళ్ళు లోలం శ్యాంసుందర్ కిరణ్ కారే రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ మద్దతు ధరలను ఎన్నికల బరిలో దింపేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ లో ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి.నిర్మల్లో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముథోళ్ లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, ఖానాపూర్ లో సెట్టింగ్ ఎమ్మెల్యే వేడుమ బుజ్జు పటేల్ పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వారి మద్దతుదారులను గెలిపించుకునేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి తోడు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ గారి నిర్మల్ నియోజకవర్గాలపై తమ పట్టు సాధించే విధంగా రాష్ట్ర మంత్రాలు చేస్తున్నారు.నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యే ఎన్నికలు 18 నెలలు గడుస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించి అందులో కొన్ని పథకాలను అమలు చేసినప్పటికీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పెన్షన్ల పెంపు పై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నది. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నిధుల కొరత కారణంగా అభివృద్ధి జరగకపోవడంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత వ్యతిరేకత ఉంది, నిర్మల్ నుంచి గెలుపొందిన బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి పై కూడా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది.ఆ పార్టీ నాయకులు ఆయనపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండకపోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం సీనియర్ నేతలను విస్మరించడంతో మహేశ్వర్ రెడ్డి పై కేడర్ తో పాటు యువకులు కూడా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీలో పని చేస్తున్న ముఖ్య నేతలు జూనియర్ సీనియర్లుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో అసలైన కార్యకర్తలు ఎవరికి మద్దతు పలకాలో అర్థం కాక సైలెంట్ గా ఉండిపోతున్నారు.ముథోల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి. ఎమ్మెల్యే పై అంత వ్యతిరేకత లేనప్పటికీ ఒక రెండు వర్గాలు మాత్రమే ఆయన ప్రోత్సహిస్తున్నారని మిగతావారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో బిజెపి మద్దతుదారులు ఆ పార్టీని విడి అధికార కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తేనే తమ రాజకీయ ఉనికి ఉంటుందని భావిస్తున్న గ్రామీణ లీడర్లు పార్టీ ముఖ్య నేతల మద్దతు కోసం కృషి చేస్తూనే గ్రామాల్లో వారి వారి అనుచర గణాన్ని ఎన్నికలకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది.హైకోర్టు సెప్టెంబర్ 30 లోపల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు మూడు పార్టీలకు రెఫరెండగా కావడంతో తమ మద్దతు దారులను గెలిపించుకునేందుకు పార్టీ ముఖ్య నేతలందరూ కూడా శమటోడ్చి కష్టపడి పని చేయాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారుఅయితే గత ఎన్నికల్లో గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు మున్సిపల్ చైర్మన్లు తిరిగి మరొకసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహాన్ని సూపుతున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ఆ పార్టీలో కష్టపడి పనిచేసిన పార్టీ ముఖ్య కార్యకర్తలు కూడా ఈ అవకాశాన్ని సద్విని చేసుకుని తమ రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకునేందుకు ఎన్నికల దోహదపడతాయని భావిస్తూ పల్లె ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంత ఓటర్లు మాత్రం ఏ పార్టీ ముగ్గు ఊపుతారోనని అందరూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు

## అప్రూవర్ గా మారిన నారాయణస్వామి

తిరుపతి, ఆగస్టు 25, ఏపీ లిక్కర్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అప్రూవర్‌గా మారినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు అప్పటి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామిని ప్రశ్నించారు సిట్ అధికారులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు ఆయన బయట పెట్టినట్టు తెలుస్తోంది. తాను తప్పు చేయలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారాయన. సిట్ అడిగిన ప్రశ్నలకు తనకు తెలిసిన సమాచారం అంతా చెప్పానని శనివారం మీడియాతో ముందు ప్రస్తావించారు. ఈ కేసులో ఆయన తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఒకటి రెండుసార్లు లిక్కర్ పాలసీపై ఆయన అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు. ఈ క్రమంలో ఆయన అప్రూవర్‌గా మారినట్టు చెబుతున్నారు. అదే జరిగితే అధినేత మెడకు ఈ కేసు చుట్టుకోవడం ఖాయమని అంటున్నారు. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పల బెయిల్ పిటిషన్ విషయంలో సిట్ కొన్ని విషయాలను న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఇలాంటి సమయంలో బెయిల్ ఇవ్వలేమంటూ నిందితుల బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ లెక్కన మాజీ మంత్రి అప్రూవర్‌గా మారినట్టేనని అంటున్నారు. అదే జరిగితే అంతిమ లబ్ధిదారులు చుట్టూ ఉచ్చు బిగిసుకున్నట్లే. ప్రస్తుతం నిందితులు ఇచ్చిన సమాచారాన్ని మరోసారి క్రోడీకరించే పనిలో నిమగ్నమైంది సిట్. అంతిమ లబ్ధిదారుడికి నేరుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్ నోటీసు ఇవ్వగానే హైకోర్టును ఆశ్రయిస్తారు. సిట్ వేసిన ఛార్జిషీటులో ఆనాటి సీఎంని చేర్చలేదు. కాకపోతే పలుమార్లు ప్రస్తావించింది. లిక్కర్ వ్యవహారంలో ఇప్పటికే జగన్ చుట్టూ ఉండే కోటరీని అరెస్టు చేసింది. ఎంపీల నుంచి ఆ శాఖ మంత్రి వరకు విచారణ చేసింది. కాకపోతే ఓ ఎంపీని అరెస్టు చేసింది. మాజీ మంత్రి నారాయణ స్వామిని విచారించింది. నేరుగా అంతిమలబ్ధిదారుడి ఎవరో పని తేల్చేపనిలో పడిందట సిట్. సెప్టెంబరులో మొదలుకానున్న అసెంబ్లీ సమావేశాల నుంచి అరెస్టు ఖాయమనే ప్రచారం సాగుతోంది.

## దగ్గుబాటికి బ్యాడ్ టైమ్ స్టార్ట్...

అనంతపురం, ఆగస్టు 25, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. తాను పార్టీ అధినాయకత్వం ప్రాపకం సంపాదించాలన్న ప్రయత్నంలో అసలుకే ఎసరు వచ్చేలా ఉంది. దగ్గుబాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. అయితే తాను లోకేశ్ నుంచి శభాష్ అనిపించుకోవాలనుకున్నారు. అందుకు జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తే లోకేశ్ కు దగ్గరవుతానని భావించాడు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకంటే నందమూరి, నారా కుటుంబాలు ఒక్కటేనన్న విషయం బహుశా దగ్గుబాటి ప్రసాద్ గుర్తించేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గత ఎన్నికల్లోనే అనూహ్యంగా దగ్గుబాటి ప్రసాద్ కు టిక్కెట్ లభించింది. రాప్తాడుకు చెందిన దగ్గుబాటి ప్రసాద్ కు అనంతపురం అర్బన్ టీడీపీ టిక్కెట్ లభించిందిఎంపీపీగా ఉన్న ఆయనకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో టిక్కెట్ దక్కించుకున్నారని అంటారు. కానీ ఎమ్మెల్యే అయిన నాటి నుంచి నియోజకవర్గంలోని సొంత పార్టీలో మిత్రులకన్నా శత్రువులు ఎక్కువయ్యారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు మరింత ముదిరి వీధినపడ్డాయి. దీంతో పాటు అనేక విషయాల్లో దగ్గుబాటి ప్రసాద్ పై వస్తున్న ఆరోపణలతో అధినాయకత్వం కూడా అప్రమత్తమయింది. ఇప్పటికే అనేక సార్లు పిలిచి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పరిస్థితుల్లో మార్పు రాలేదు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సినిమా కూడా దీనికి తోడయింది. వార్ 2 సినిమా విడుదలయిన సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తూ టీడీపీ యువత కు చెందిన నేత ధనుంజయ్ నాయుడితో మాట్లాడిన తీరును కొందరు వైరల్ చేశారు. ఇది ప్రత్యర్థుల పనేనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చెబుతున్నారు. మరొకవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. బహిరంగంగా దగ్గుబాటి ప్రసాద్ క్షమాపణ చెప్పేంత వరకూ వదలబోమని గట్టిగా హెచ్చరిస్తున్నారు. ఈరోజు కూడా రాష్ట్రం నలుమూలల నుంచి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ వచ్చి దగ్గుబాటి ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు, లోకేశ్ లుకూడా ఇటువంటి వ్యాఖ్యలకు తాము మద్దతివ్వబోమని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. దీంతో తాను అనుకున్నది ఒకటి కాగా అది బూమ్ రాంగ్ గా మారిపోవడంతో దగ్గుబాటి ప్రసాద్ కు రాజకీయంగా కష్టాలు తప్పడం లేదు

## టీడీపి గూటికి వైసీపీ నేత కొడుకు

ఒంగోలు, ఆగస్టు 25, ఏపీ రాజకీయాల్లో చంద్రబాబుకు సమకాలీకులు చాలామంది ఉన్నారు. కొందరు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోగా వారి వారసులను బరిలో దించారు. అయితే ఇటువంటి నాయకులంతా ఎక్కువగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. ఒకరిద్దరు సైతం ఇతర పార్టీల్లో కొనసాగుతున్నారు. కానీ తమ పిల్లలకు సరైన రాజకీయ భవిష్యత్తు ఇవ్వలేదన్న బెంగ వారిని వెంటాడుతోంది. అటువంటి వారిలో సీనియర్ నేత కరణం బలరాం ఒకరు. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు బలరాం. 1978లో చంద్రబాబుతో పాటు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా అడుగుపెట్టారు. కానీ బలరాం కు ఒక లోటు ఉంది. మంత్రి పదవి నిర్వర్తించలేకపోవడం ఆయనకు ఉన్న లోటు. ప్రస్తుతం తన కుమారుడు వెంకటేష్ కు సరైన రాజకీయ భవిష్యత్తు కల్పించాలన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ క్రియాశీలకంగా లేరు. వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడికి మంచి అవకాశం చూపించాలన్న ప్రయత్నంలో ఆయన ఉన్నారు.మొన్నటి ఎన్నికల్లో కరణం బలరాం కుమారుడు వెంకటేష్ చీరాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు కరణం బలరాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఓ వివాహ వేడుకలో చంద్రబాబును కలిశారు బలరాం. ఇద్దరూ కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. దీంతో బలరాం టిడిపిలోకి ఎంట్రీ ఇస్తారని తెగ ప్రచారం జరిగింది. ఆయన సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండడంతో తిరిగి చేరిక ఖాయమని టాక్ నడిచింది. అయితే ఏడాది అవుతున్న బలరాం విషయంలో ఎటువంటి కదలిక లేదు. అయితే బలరాం ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది.రాజకీయాల్లో కరణం బలరాం ది సుదీర్ఘ నేపథ్యం. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారు. ప్రకాశం జిల్లాలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వచ్చారు. ప్రకాశం జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవారు. కానీ 2019 ఎన్నికల్లో గెలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఫిరాయించారు. అదే తన తప్పిదంగా బలరాం భావిస్తున్నారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వ్యాపార పరంగా ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి అయిష్టగానే ఆయన కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఆయన పునరాలోచనలో పడ్డారు.

# ట్రంప్ ఎఫెక్ట్...

## రొయ్యలపై తీవ్ర ప్రభావం

ఏలూరు, ఆగస్టు 25, ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ట్రంప్ భారత్ నుంచి ఎగుమతుల సుంకం పెంచడంతో రొయ్యల పెంపకం దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రొయ్యల ఉత్పత్తి, ఎగుమతులలో ప్రథమ స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా పండించే మొత్తం రొయ్యలలో సుమారు డెబ్బయి శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. రొయ్యలు అంటే ఇష్టపడే వారు ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉండటంతో వీటి ధర కూడా ఎక్కువగా ఉంటుంది. 1990వ దశకం నుంచి రొయ్యలకు అధిక ధర లభించడంతో వాటిని ఉత్పత్తి చేసే చేరువల సంఖ్య కూడా ఎక్కువగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో పంట పొలాలను కూడా రొయ్యల చెరువులుగా మార్చి మరీ ఉత్పత్తి చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలు రొయ్యల ఉత్పత్తి కేంద్రాలుగా పేరుగాంచాయి. ఈ ఉత్పత్తి ప్రధానంగా అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుంది.కానీ ఇటీవల అమెరికా ప్రభుత్వం భారతీయ రొయ్యలపై ఇరవై ఐదు శాతం సుంకాన్ని విధించింది. ఇది ఇప్పటికే ఉన్న యాంటీ-డంపింగ్ డ్యూటీలు, కౌంటర్‌వైలింగ్ డ్యూటీలకు అదనంగా ఉండటంతో, మొత్తం రుసుము 30 నుంచి 37 శాతం వరకు పెరిగింది. ఈ భారీ సుంకాల కారణంగా అమెరికా మార్కెట్లో భారత రొయ్యల కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు.



ఎక్వడార్, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాలు తక్కువ రుసుములతో రొయ్యలను అమెరికాకు సరఫరా చేస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.. ట్రంప్ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ లోని రొయ్యల రైతులపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. అమెరికా మార్కెట్లో డిమాండ్ తగ్గిపోవడంతో ఎగుమతిదారులు కొనుగోలు ఆర్డర్లను తగ్గించడంతో రొయ్యల రైతులు ఇబ్బందులు పడుతున్నార. రొయ్యలు మామూలుగా అయితే ఎగుమతి ధర కిలోకు 270 రూపాయల నుంచి 300 రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు మరింత పడిపోయింది. దేశీయ మార్కెట్ లోనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు మూడు లక్షల మంది రొయ్యల సాగులో నేరుగా ఉపాధి పొందుతుండగా, ప్యాకింగ్, ప్రాసెసింగ్, ఐస్ తయారీ, రవాణా, ఫీడ్ ఉత్పత్తి వంటి అనుబంధ రంగాల్లో మరికొన్ని లక్షల మంది ఆధారపడుతున్నారు. రొయ్యలకు గిట్టుబాటు ధర లభించకపోతే వీళ్లంతా ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశాలున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు.

## విశాఖపట్నంలో టెస్ట్ బెడ్ ప్రతిపాదనలు

విశాఖపట్టణం, ఆగస్టు 25, దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు కేంద్రం 'మిషన్ మౌసం' ద్వారా టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తీర ప్రాంత అధ్యయనం కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక పరికరాల ద్వారా సేకరించిన సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు వాతావరణ పరిశోధనలకు ఉపయోగించనున్నారు. తుఫానులను ముందుగా గుర్తించేందుకు మొబైల్ రాడార్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా విపత్తుల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు.కేంద్రం దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు.. అంచనాల్లో కచ్చితత్వంపై ఫోకస్ పెట్టింది. దీని కోసం 'మిషన్ మౌసం' ద్వారా దేశంలో చాలా చోట్ల టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పుణెలోని ఐఐటీఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ) ఆధ్వర్యంలో ఈ టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఏపీలోని సాగర తీర నగరం విశాఖపట్నంలో.. తీర ప్రాంత అధ్యయనం కోసం కోస్టల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ టెస్ట్‌బెడ్ (ఏఆర్టీ) ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. గత ఏడాది మార్చిలో మధ్యప్రదేశ్‌లోని సీహోర్‌లో రూ.125 కోట్లతో ఏర్పాటు చేసిన టెస్ట్‌బెడ్‌ను ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ, ముంబై, చెన్నైలలో కూడా అర్బన్ టెస్ట్‌బెడ్‌లను కూడా ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారు.విశాఖపట్నంలో దేశంలోనే మొదటిసారిగా వాతావరణాన్ని అంచనా వేయడానికి 30 అత్యాధునిక పరికరాలు రానున్నాయి. ఈ పరికరాలు గాలిలో ఉండే చిన్న రేణువులు (ఏరోసోల్స్), మేఘాలు, గాలులు, రేడియేషన్ వంటి వాటిని గమనిస్తాయి. ఈ సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు భవిష్యత్తులో పరిశోధనల కోసం ఉపయోగించుకోవచ్చు. ఈ సమాచారాన్ని భవిష్యత్తులో పరిశోధనలు చేసే విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు అందిస్తారు. దీనివల్ల వాతావరణం గురించి మరింత లోతుగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది అంటున్నారు.మా మంచి బాబుగారూ.. చంద్రబాబుకు దిష్టి తీసిన మహిళ..అమెరికాలోని నోవా (నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్) సంస్థ తుఫానులు, హరికేన్లను తెలుసుకోవడానికి మొబైల్ రాడార్లను వాడుతోంది. ఇప్పుడు అలాంటి రాడార్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రాడార్ ఉన్న వాహనం తూర్పు తీరంలో తిరుగుతూ వాతావరణాన్ని గమనిస్తుంది. తద్వారా తుఫానులు వచ్చే సమయాన్ని అంచనా వేయవచ్చు. ఈ రాడార్లను ట్రక్కుల వెనుక అమర్చుతారు.. వీటిని డాప్లర్ రాడార్లు అంటారు. విపత్తులు సంభవించే సమయంలో వాతావరణ పరిస్థితులను తెలుసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయి. తుఫానుల గురించి ముందుగానే తెలుసుకోవచ్చు. ప్రతి ఏటా కుండపోత వర్షాలు, వరదలు, వడగాలుల వల్ల చాలా నష్టం జరుగుతోంది. ఈ నష్టాన్ని తగ్గించుకుంటేనే ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగగలం అంటున్నారు. అందుకే ప్రభుత్వం, ఇతర సంస్థలు దీనిపై శ్రద్ధ పెడుతున్నాయంటున్నారు. దీనివల్ల నష్టాన్ని కొంతమేర తగ్గించవచ్చంటున్నారు.

## తప్పుతున్న వైసీపీ అంచనాలు

విజయవాడ, ఆగస్టు 25 ,చంద్రబాబు అపర మేధావి. ఎలాంటి పరిస్థితులు నైనా తట్టుకోగలరు. ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించగలరు. అపజయం ఎదురైందని కృంగిపోరు. విజయం దక్కిందని విరుచుకుపడరు. గెలుపోటములను సమానంగా తీసుకునే నాయకుడు. అందుకే ఆయన ఈ సక్సెస్ను సాధించారు. 2004లో టిడిపి అధికారం కోల్పోయింది. 2009లో సైతం రెండోసారి పరాజయం చవిచూసింది. ఇక ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ 2014లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2019లో అయితే ఘోర పరాజయం ఎదురైంది. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న చంద్రబాబు ఒకానొక దశలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదురైన పరాభవాన్ని తట్టుకోలేక పోయారు. ఏకంగా రోదించారు. కానీ ఆ రోదన నుంచి పుట్టుకొచ్చిన



పట్టుదలతో.. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి 2024లో ఘన విజయం సాధించారు. కానీ చంద్రబాబుతో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డికి అనుభవం తక్కువ. ఇప్పుడు కూడా చంద్రబాబును తక్కువగా ఆలోచన చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. 2029 మనదేనని చెబుతున్నారు.జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు సోషల్ మీడియా ప్రచారాన్ని వాడుకుంటారు. ఇప్పుడు కూడా ఆయన చేస్తోంది అదే. అమరావతి మునిగిపోయిందని.. వికలాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని.. పథకాలు అమలు చేయడం లేదని.. రాష్ట్రంలో పాలన ఘోరంగా ఉందని.. శాంతిభద్రతలకు తీరని విఘాతం కలుగుతోందని.. ఇలా చాలా రకాల ఆరోపణలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ తరపున ప్రచారం చేస్తూనే ఉన్నారు. కేవలం సోషల్ మీడియా ప్రచారాన్ని మాత్రమే నమ్ముకుంటున్నారు. కానీ దానిని ఎలా తిప్పి కొట్టాలో చంద్రబాబుకు తెలుసు. ప్రస్తుతం చంద్రబాబు చేస్తోంది అదే. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్మోహన్ రెడ్డిని ప్రజల్లో ఎలా చులకన చేయాలో ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారు చంద్రబాబు. దానిని గ్రహించలేకపోతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.సోషల్ మీడియాలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పేందుకు చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపిస్తున్నారు. వచ్చే నెలలో ప్రధాని మోదీని తెప్పించి అమరావతిలోని ఐకానిక్ భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. దానికి మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నట్లు ఆధారాలతో సహా చూపించగలుగుతున్నారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటివి ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా అమలు చేయగలుగుతున్నారు. దీంతో ప్రజల్లో కూడా ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాలను ఒక పద్ధతి ప్రకారం తిప్పి కొడుతున్నారు. మునిగిపోయింది అమరావతి కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని తేల్చి చెబుతున్నారు. ఇవి ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. కానీ వీటిని గుర్తించలేకపోతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు సీనియారిటీ, జగన్మోహన్ రెడ్డి అనుభవ లేమి వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఏపీకి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ

విజయవాడ, ఆగస్టు 25, ఏపీలో మరో ప్రతిష్టాత్మక సంస్థ కొలువుదీరనుంది. రాష్టంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం విజయవాడ సమీపంలో భూములను అన్వేషిస్తున్నారు. 15 ఎకరాల్లో ఈ ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు మనదేశంలో ఇప్పటి వరకూ రెండుచోట్ల మాత్రమే ఐఐపీఎం ప్రాంగణాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటయ్యేది మూడోది కానుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏపీలో కొలువుదీరనున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) ఏపీలో తమ బ్రాంచిని నెలకొల్పనున్నట్లు సమాచారం. విజయవాడలో ఇందుకు అనువైన భూమిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడకు సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించిన అనంతరం.. భవన నిర్మాణాల కోసం కేంద్రం నిధులు కేటాయించనుంది.మరోవైపు ప్రస్తుతం మన దేశంలో రెండు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటైతే మూడోది కానుంది. కర్ణాటక, అస్సోం రాష్ట్రాలలో మాత్రమే ఐఐపీఎంలు ఉండగా.. తాజా ప్రతిపాదనలు ఫలించి కార్యరూపం దాల్చితే ఆంధ్రప్రదేశ్ కూడా వాటి సరసన చేరనుంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం విజయవాడలో ఐఐపీఎం కోసం భూమి కేటాయించి.. అందులో నిర్మాణాలు జరిగేందుకు కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి వరకూ ట్రైనింగ్, రీసెర్చ్ కార్యకలాపాల కోసం విజయవాడలో ఓ భవనంలో ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా అగ్రికల్చరల్ ఎగ్జిపోర్టు బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్ అండ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులలో బోధన జరగనుంది. యూజీ, పీజీ రెండు విభాగాల్లో కోర్సులు ఉంటాయి. ఏపీలో ఏర్పాటు చేసే ఐఐపీఎం ప్రాంగణంలో అండర్ గ్రాడ్యుయేట్‌లో 60, పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయని అధికారులు చెప్తున్నారు.1993లో బెంగళూరులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ స్థాపించారు. ఆగ్రోబిజినెస్, ప్లాంటేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చరల్ ఎగ్జిపోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తూ ఉంటుంది. వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రత్యేక ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం దీని ఏర్పాటు వెనుక ఉద్దేశం.

## టీడీపీ, జనసేన మధ్య ప్రకాష్ రాజ్ చిచ్చు...

కాకినాడ, ఆగస్టు 25, ఏపీలోకూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే ఉంది. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయి. కిందిస్థాయితోపాటు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడుతోంది. అయినా సరే ఎప్పటికప్పుడు ఇరు పార్టీల అధినేతలు సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం నడుస్తుందని.. చంద్రబాబు నాయకత్వంలోనే పనిచేస్తామని పవన్ కళ్యాణ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానివ్వనని కూడా తేల్చి చెప్పారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందుతోంది. తెలుగుదేశం పార్టీకి బిజెపి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కానీ ఎక్కడో లోలోపల గత అనుభవాల దృష్ట్యా.. పవన్ కళ్యాణ్ ను పట్టుకొని బిజెపి పొలిటికల్ డ్రామాకు తెరతీస్తుందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. సరిగ్గా ఇదే అనుమానం వ్యక్తం చేశారు నటుడు ప్రకాష్ రాజ్. పవన్ కళ్యాణ్ పట్ల చంద్రబాబుకు అనుమానం వచ్చేలా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. అందరూ అనుమానపు చూపులు చూసేలా ఈ ట్వీట్ ఉందిఇటీవల కేంద్ర ప్రభుత్వంఓ వివాదాస్పద బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఏదైనా కేసులో అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైల్లో ఉంటే.. 31 వ రోజు రాజీనామా చేయకుండా పదవి కోల్పోవాల్సి ఉంటుంది. అటువంటి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం పొందాక.. ఉభయసభల్లో చర్చించి సవరణలు తీసుకొచ్చి ఆమోదం పొందాలని బిజెపి అధినాయకత్వం భావిస్తోంది. ఈ బిల్లు పరిధిలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను చేర్చారు. పారదర్శక పాలన, నేర సంస్కృతిని నియంత్రించేందుకే ఈ సంచలన బిల్లు ప్రవేశపెట్టినట్లు బిజెపి చెబుతోంది. అయితే విపక్ష ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను అచేతనంగా చేసేందుకేనని విపక్షాలు అనుమానిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.అయితే బిజెపి( విధానాలను ఎప్పుడు వ్యతిరేకిస్తుంటాడు నటుడు ప్రకాష్ రాజ్. అయితే ఈ బిల్లును ఏపీ రాజకీయాలతో ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. మహాప్రభు నాకు చిన్నపాటి సందేహం. ప్రస్తుత ముఖ్యమంత్రిని, మాజీ ముఖ్యమంత్రిని పక్కకు తప్పించి.. మీకు ఇష్టమైన డిప్యూటీ సీఎంను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకేనా ఈ బిల్లు అంటూ ప్రశ్నించారు. ఇది విపరీతంగా వైరల్ అవుతుంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును ఏపీ రాజకీయాలకు ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ సంధించిన ఈ ప్రశ్న ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. ప్రస్తుతం చంద్రబాబు, పవన్ మధ్య మంచి బంధం కొనసాగుతోంది. కానీ పవన్ చర్యలపై అనుమానం కలిగేలా, కేంద్రంపై చంద్రబాబుకు సందేహం రేగేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది. ఇప్పటికే బిజెపి చాలా రాష్ట్రాల్లో మిత్రపక్షాల మధ్య అగాథం రేపింది. ఒక పక్షాన్ని నిలువరించేందుకు మరో మిత్రపక్షంతో కుట్ర చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు చంద్రబాబు విషయంలో సైతం పవన్ తో ఆ పని చేయిస్తుందని అర్థం వచ్చేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది.

## ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు చేతలు మీదుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

తిరుపతి :ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు చేతలు మీదుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం కానుంది. క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ కార్డులను ప్రభుత్వం తయారు చేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో అక్రమాలకు చెక్ పెట్టవచ్చు. నగరంలో 66,243 స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. నగరంలోని 102 చౌకదుఖాణాల ద్వారా రేషన్ సరుకులు లబ్దిదారులకు చేరవేస్తున్నాం. రేషన్ సరుకులు పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది꞉. కొత్త రేషన్ కార్డులు వచ్చే నెల ( సెప్టంబర్ ) నుంచి అందిస్తాం. కొత్త రేషన్ కార్డుల నమోదు నిరంతర ప్రక్రియ...ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు.

# ఉదయాన్నే రాగి జావ తాగితే అంతులేని శక్తి మీ సొంతం!



రాగి (ఫింగర్ మిల్లెట్) అనేది అనేక పోషకాలు కలిగిన ధాన్యం. రాగి జావ అనేది తెలుగునాట ముఖ్యమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రాగిలో ముఖ్యంగా క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్లు, ఆహార ఫైబర్, విటమిన్‌లు (ః1, ః2) లకు సమృద్ధిగా ఉంటాయి. రాగిని జావ రూపంలో తీసుకుంటే, మన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. రాగి జావ తాగడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. 1. ఎముకల బలం రాగిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. క్యాల్షియం మన ఎముకలకు ముఖ్యమైన మూలకం. కాబట్టి, రాగి జావ పిత్తశూల సమస్యలు, బలహీనమైన ఎముకలు ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులకు ఎముకల బలం కోసం రాగి జావ చాలా మంచిది. 'డీ మార్ట్, స్టార్ బజార్.. ఎందులో ధరలు తక్కువా..!" 2. ఇన్ఫెక్షన్ల నిరోధం రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్స్ శరీరంలో ప్రమాదకరమైన ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. 3. జీర్ణశక్తి పెంపు రాగి జావలో ఉండే అధిక ఫైబర్ పదార్థం జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది. రోజూ రాగి జావ తాగడం వలన జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. 4. డయాబెటిస్ నియంత్రణ రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్తిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా రాగి జావను చక్కని ఆహారంగా పరిగణించవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" 5. బరువు తగ్గడం రాగిలో ఉండే ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన ఆకలి నియంత్రణలో సహాయపడుతుంది. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుండటం వలన, ఎక్కువకాలం ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి 5 6. రక్తహీనత నివారణ రాగిలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనతకు గురయ్యే వారు ఈ రాగి జావను తీసుకోవడం ద్వారా ఐరన్ తక్కువతనాన్ని అధిగమించవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 7. చర్మ ఆరోగ్యం రాగిలో ఉండే మెథియోనిన్ అనే అమినో ఆమ్లం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలను అందించి, చర్మం మృదువుగా మరియు ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుంది. 8. శరీరానికి తక్షణ శక్తి రాగి జావ తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. రాగిలో గ్లూకోజ్ అందుబాటులో ఉండటం వలన ఇది శరీరానికి త్వరగా జీర్ణమై, శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం తాగినప్పుడు ఇది ఆ రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. 9. హృదయ ఆరోగ్యం రాగి జావలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణమవుతుంది. రాగి జావ తాగడం వలన హృదయ సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చు. 10. మానసిక ప్రశాంత రాగి జావలో ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ అమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది మానసిక ప్రశాంతతను మరియు సంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి, రాగి జావ తరచుగా తీసుకుంటే ఒత్తిడి, మనోవ్యాధులను తగ్గించుకోవచ్చు. తయారుచేసే విధానం రాగి జావను తయారుచేయడం చాలా సులభం. ముందుగా రాగి పిండిని నీటిలో కలిపి, మరిగించడం అవసరం. ఈ మిశ్రమాన్ని బాగా మరిగించాక, చిటికెడు ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవచ్చు. కొందరు దీనిలో పాలు, బాదం పప్పు కూడా కలిపి రుచిగా తీసుకుంటారు. రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ఇది ఆరోగ్యానికి సహాయపడటమే కాకుండా, శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. రాగి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి. ఈ కారణంగా రాగి జావను మన ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగించవచ్చు

# ప్రతి రోజూ జొన్న రొట్టెలు తింటున్నారా?.. అయితే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!

జొన్నలు లేదా సొర్గమ్ అనేది ఒక పౌష్టిక ధాన్యం, జొన్న రొట్టెలు తెలుగునాట సంప్రదాయ ఆహార పదార్థాలలో ఒకటి. ఇది పూర్వకాలం నుండి మన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంది. జొన్నలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి, శరీరానికి ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తాయి. జొన్న రొట్టెలు రోజూ తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. 1. శరీరానికి శక్తి జొన్న రొట్టెలు అధిక పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా కలిగి ఉండడం వలన శరీరానికి ఇంధనం అందించి, శక్తిని నిలుపుకొంటాయి. రోజూ ఉదయాన్నే జొన్న రొట్టెలు తినడం వలన శరీరానికి అవసరమైన శక్తిని అందించి, చురుకుదనాన్ని కలిగిస్తాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 2. జీర్ణవ్యవస్థకు మేలు జొన్నలలో అధికంగా ఉండే డైట్ ఫైబర్ జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, పేగు సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తినడం వలన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. జొన్న రొట్టెలు తీసుకోవడం వలన జీర్ణం సులభంగా జరుగుతుంది. 3. బరువు తగ్గడంలో సహాయం జొన్న రొట్టెలు తినడం వలన బరువు తగ్గేందుకు సహాయపడవచ్చు. వీటిలో ఉండే పీచు (ఫైబర్) మరియు ప్రోటీన్ ఎక్కువ ఉండడం వలన, ఆకలి త్వరగా వేయదు. ఇది చాలా కాలం కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ తగ్గించి, అనవసరమైన కేలరీలను తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు జొన్న రొట్టెలను తమ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఈ రొట్టెలు తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. జొన్న రొట్టెలు తినడం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించి, మధుమేహం రాకుండా చూసుకోవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 5. హృదయ ఆరోగ్యం జొన్న రొట్టెలు హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇవి గుండె రోగాలను దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలు తినడం మంచిదని సూచించబడింది. 6. రక్తహీనతను తగ్గిస్తుంది జొన్నలు అధికంగా విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇవి శరీరంలో రక్తహీనతను (అనీమియా) తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. " కిర్రాక్ ఆర్పీకి జబర్దస్త్ నటుడు కౌంటర్.. రోజాకు మద్దతుగా కామెంట్స్ " 7. ఎముకల బలం



జొన్నల్లో ఉన్న మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఎముకల సంబంధిత వ్యాధులు మరియు నాజుకుతనం సమస్యలను తగ్గించడానికి జొన్న రొట్టెలు మంచి ఆహారం. దీన్ని రోజూ తినడం వలన ఎముకలు బలంగా ఉంటాయి, ముఖ్యంగా వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. 8. క్యాన్సర్ నిరోధకత జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. జొన్నలలో పోలీఫినాల్స్ అనే పదార్థం ఉండి, ఇది శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ శరీరానికి హాని చేసేవి కాబట్టి, జొన్నలు తీసుకోవడం వలన ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. 9. రోగనిరోధక వ్యవస్థ బలోపేతం జొన్నల్లో ఉండే విటమిన్ సి మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది శరీరంలో వ్యాధి కారకులను ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటంతో, శరీరం అనేక వ్యాధులను సులభంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. 10. మానసిక ప్రశాంతత జొన్నల్లో ఉండే ఫైబర్ మరియు ప్రోటీన్లు నెమ్మదిగా జీర్ణమవుతూ, మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దీనివల్ల మానసిక ప్రశాంతత కలిగించి, ఉత్కంఠ, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వలన మెదడుకు సరైన ఆహారం అంది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జొన్న రొట్టెలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టిక విలువలను అందించడమే కాకుండా, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యం, ఎముకల బలం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. సంప్రదాయ ఆహారంలో భాగమైన జొన్న రొట్టెలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# పుచ్చ గింజలు పారేస్తున్నారా? ఇవి తెలిస్తే తెచ్చుకుని మరీ తింటారు!


ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఇటీవల ఆరోగ్యం పైన చాలామందికి అవేర్నెస్ వచ్చింది. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకొని మరీ జాగ్రత్త పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు, శరీరానికి అన్ని పోషకాలు అందాలని భావించేవారు కొన్ని రకాల గింజలను తింటే ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, పుచ్చ గింజలు, ఫ్లాక్స్ సీడ్స్ ఇలా రకరకాల గింజలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తించారు. పుచ్చ గింజల్లో పోషకాలు ఫుల్ ఇక గింజలలో విశేషమైన పోషకాలు ఉన్న పుచ్చగింజలు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది పుచ్చకాయలను తిని పుచ్చగింజలను మాత్రం పారేస్తారు. అయితే పుచ్చగింజల్లో బోలెడు పోషకాలు ఉంటాయని అవి మనకు కావలసిన ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలుసుకోవలసిన అవసరం ఉంది. పుచ్చకాయ గింజల్లో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" పుచ్చ గింజలతో గొప్ప ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చగింజలలో ఉండే అమైనో యాసిడ్ లు రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చ గింజలు మనకు గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. పుచ్చగింజల్లో ఉండే మోనోసాచ్యురేటెడ్, పాలి అన్సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పుచ్చ గింజలతో పురుషులలో వీర్య కణాల వృద్ధి పుచ్చగింజలలో ఉండే లైకోపీన్ పురుషులలో వీర్యకణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలు స్పెర్మ్ కౌంటును పెంచి, స్పెర్మ్ నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి. పురుషుల సంతాన ఉత్పత్తికి ఇవి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కండరాలు బలోపేతం అవుతాయి. ఇవి కండరాల నొప్పులను గణనీయంగా తగ్గిస్తాయి. పుచ్చ గింజలు మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. : ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । బరువు తగ్గేందుకు పుచ్చ గింజలు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడతాయి. మన జ్ఞాపక శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి పుచ్చ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి కూడా పుచ్చ గింజలు దోహదం చేస్తాయి. పుచ్చగింజలలో లభించే మెగ్నీషియం జీవక్రియకు సంబంధించిన శక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషించి మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుచ్చ గింజలలో చాలా తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకాహారం అని చెప్పాలి.



# ఇంట్లో ఈ మొక్కలుంటే..అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం

ఇంట్లో పెంచుకునే మొక్కలు అందానికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. కొన్ని మొక్కలు గాలిని శుద్ధి చేస్తాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని మొక్కలు: స్నేక్ ప్లాంట్: ఈ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది చాలా తక్కువ నీరు అవసరమైన మొక్క కాబట్టి, దీనిని పెంచడం చాలా సులభం. అలోవెరా: అలోవెరా మొక్క చర్మ సంరక్షణకు చాలా ఉపయోగపడుతుంది. ఇది గాయాలు మానేయడానికి, చర్మం మంట తగ్గించడానికి సహాయపడుతుంది. తులసి: తులసి మొక్క ఆయుర్వేదంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. "తెలంగాణ ఐఏఎస్ అధికారికి ఏపీలో తొలి పోస్టింగ్-ఎక్కడో తెలుసా ?" స్పైడర్ ప్లాంట్: స్పైడర్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడంతో పాటు, వాతావరణాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చాలా తక్కువ కాంతిలో కూడా బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీ: పీస్ లిల్లీ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోఎథిలిన్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి కూడా సహాయపడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు: మొక్కలను చూడడం, వాటిని తాకడం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.మొక్కలను పెంచడం ఒక రకమైన కళ. ఇది మనలోని క్రియేటివిటీని పెంపొందిస్తుంది. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.మొక్కలు ఎంచుకునేటప్పుడు ఈ కారణాలను పరిగణనలోకి తీసుకోండి. కొన్ని మొక్కలు ఎక్కువ కాంతిని ఇష్టపడతాయి, మరికొన్ని తక్కువ కాంతిలో బాగా పెరుగుతాయి.కొన్ని మొక్కలకు ఎక్కువ నీరు అవసరం, మరికొన్ని తక్కువ నీరు అవసరం.మీ ఇంటి అలంకరణ: మీ ఇంటి అలంకరణకు తగిన మొక్కలను ఎంచుకోండి. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । ముఖ్యమైన విషయం: మొక్కలను ఎంచుకునేటప్పుడు, అవి విషపూరితమైనవో కావో తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఉన్న ఇళ్లలో విషపూరితమైన మొక్కలను పెంచకూడదు. చిట్కాలు: మొక్కలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచండి.మొక్కలకు తగినంత నీరు మరియు ఎరువులు అందించండి.మొక్కలను క్రమం తప్పకుండా కత్తిరించండి. మీ ఇంటిని ప్రకృతి అందంతో నింపడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు పెంచడం చాలా మంచి మార్గం.






# సెప్టెంబర్ రేసు నుంచి కాంత అవుట్?




లక్కీ భాస్కర్ సినిమాతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న దుల్కర్ సల్మాన్ కు మలయాళంతో పాటూ తెలుగులో కూడా మంచి పాపులారిటీ ఉంది. అతను తెలుగులో చేసిన మహానటి, సీతారామం, లక్కీభాస్కర్ సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. వాటితో పాటూ ఆయన నటించిన సినిమాలన్నీ తెలుగు ఆడియన్స్ చూస్తూనే ఉంటారు. మద్రాస్ బ్యాక్ డ్రాప్ కథతో.. లక్కీ భాస్కర్ తర్వాత దుల్కర్ ప్రస్తుతం కాంత అనే పీరియాడికల్ డ్రామా చేస్తున్న విషయం తెలిసిందే. మద్రాస్ బ్యాక్ డ్రాప్ లో ఓ మూవీ తీయడం వెనుక ఉన్న కథనే కాంత సినిమాగా తెలుస్తోంది. ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ లో దుల్కర్ సల్మాన్ కనిపించనుండగా డైరెక్టర్ పాత్రలో సముద్రఖని నటిస్తున్నారు. మద్రాస్ నేపథ్యంలో అలనాటి రోజుల్ని గుర్తు చేసేలా ఉన్న ఇంటెన్స్ లుక్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. సెప్టెంబర్ 12 నుంచి వాయిదా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా వాస్తవానికి సెప్టెంబర్ 12న రిలీజ్ కావాలి. కానీ ఇప్పుడు ఈ సినిమా వాయిదా పడుతుందని పుకార్లు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. వాయిదా కారణంగా వార్తల్లో నిలిచిన కాంత సినిమాను సెప్టెంబర్ నుంచి వాయిదా వేసి అక్టోబర్ లో రిలీజ్ చేయాలని చూస్తున్నారు. దీపావళి కారణంగా అక్టోబర్ మూడో వారంలో కాంతను రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే కాంత సినిమా సెప్టెంబర్ 12 నుంచి వాయిదా పడుతుందని కానీ అక్టోబర్ లో దీపావళి కానుకగా రిలీజవుతుందని కానీ మేకర్స్ ఇంకా అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్లలో రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్, ప్రశాంత్ పొట్లూరి కాంతను నిర్మిస్తుండగా, భాగ్య శ్రీ బోర్సే ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్నారు.



# రజినీ 'కూలీ'.. అది కష్టంలా ఉందే!

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ రీసెంట్ గా కూలీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించారు. ఆగస్టు 14వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదలైంది చిత్రం. రిలీజ్ కు ముందు ఆడియన్స్ లో భారీ అంచనాలు క్రియేట్ అవ్వగా.. విడుదలయ్యాక మాత్రం సీన్ రివర్స్ అయింది. సినీ ప్రియులను సాటిస్ఫై చేయలేకపోయింది. అడ్వాన్స్ బుకింగ్స్ ఫుల్ జోష్ లో జరగడం వల్ల ఓపెనింగ్స్ వేరే లెవెల్ లో వచ్చాయి. ఆ తర్వాత రెండు రోజులు సెలవులు, వీకెండ్ కావడంతో మంచి కలెక్షన్స్ సాధించింది. కానీ మండే నుంచి వసూళ్లు బాగా పడిపోయాయి. ఇప్పుడు ఈ వీకెండ్ ను బాగానే యూజ్ చేసుకుంది కూలీ. బ్లాక్ బస్టర్ హిట్ మహావతార నరసింహ తర్వాత బుకింగ్స్ విషయంలో ట్రెండింగ్ లో నిలిచింది. మోస్తరు కలెక్షన్స్ సాధించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటి వరకు రూ.470 కోట్ల గ్రాస్ ను సినిమా రాబట్టినట్లు సమాచారం. అయితే కూలీ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్ రూ.600 కోట్లు! దీంతో ఇప్పుడు ఆ మార్క్ ను టచ్ చేయాలంటే కష్టమే. లేకుంటే తమిళ వెర్షన్ కూడా ఫ్లాప్ గానే మిగులుతుంది. అయితే ఇప్పటి వరకు తెలుగుతో సహా ఇతర భాషల్లో కూలీ లాభాల్లోకి అడుగు పెట్టలేదు. తెలుగు స్టేట్స్ లో బిజినెస్ కు తగ్గ వసూళ్లు ఇంకా రాబట్టలేదు. కానీ వార్-2 కన్నా ఎక్కువ సాధిస్తోంది. అయితే మేకర్స్ మాత్రం సినిమాను హిట్ జోన్ లో తీసుకురావాలని



వర్క్ చేస్తున్నారని సమాచారం. రీసెంట్ గా సెన్సార్ సర్టిఫికెట్ పై కోర్టుకు వెళ్లారు. తమకు ఏ సర్టిఫికెట్ ఇచ్చారని.. యూ/ఏ కావాలని కోరారు. యూ/ఏ అయితే ఆక్యుపెన్సీలతో థియేటర్లు మళ్లీ నిండుతాయని భావిస్తున్నారు. కానీ అది అంత ఈజీ కాదు. మిక్స్డ్ టాక్ పాజిటివ్ గా మారిపోవడం కష్టమే. కానీ కూలీ మూవీ ఇంకాస్త స్టడీగా సాగితే లాభాలు విషయం పక్కనపెడితే బయ్యర్లు సేఫ్ అవుతారు. లేకుంటే అంతా నష్టాల బారిన పడతారు. రజినీ కాంత్ అకౌంట్ లో ఫ్లాప్ చేరుతుంది. మరి కూలీ సినిమా విషయంలో చివరకు ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# కమర్షియల్ సినిమాలో 1000 తప్పులున్నా పట్టించుకోరు



అనుపమ పరమేశ్వరన్.. మలయాళీ ముద్దుగుమ్మ అయినటువంటి అనుపమ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తాజాగా 'పరదా' అనే లేడి ఓరియెంటెడ్ మూవీతో మన ముందుకు వచ్చింది. అయితే ఇన్ని రోజులు హీరోల సరసన నటించి సాంప్రదాయ బద్ధమైన హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ.. సడన్ గా టిల్లు స్క్వేర్, రౌడీ బాయ్స్ అనే సినిమాలతో గ్లామర్ డాల్ గా మారిపోయింది. ఈ రెండు సినిమాల్లో అనుపమ హాట్ రొమాన్స్ చేయడంతో ఆమె అభిమానులు సైతం షాక్ అయ్యారు.అలా అనుపమ అంటే కేవలం ట్రెడిషనల్ రోల్స్ మాత్రమే కాదు బోల్డ్ పాత్రలు కూడా చేస్తుంది అని ఈ సినిమాలతో ప్రూవ్ చేసింది. కమర్షియల్ మూవీలపై అనుపమ కామెంట్.. అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా పరదా అనే సినిమాతో మన ముందుకు వచ్చింది. ప్రవీణ్ కండ్రేవుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇటీవల మంచి టాక్ తెచ్చుకోగా.. దీనికి సక్సెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఇందులో సంచలన వ్యాఖ్యలు చేసింది అనుపమ. మరి అనుపమ కామెంట్లు ఎవరిని ఉద్దేశించి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. వెయ్యి తప్పులున్నా.. కమర్షియల్ సినిమాలలో అవి కనిపించవు.. ఆగస్టు 22న అనుపమ నటించిన పరదా మూవీ విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాకి మంచి టాక్ రావడంతో కలెక్షన్లు కూడా భారీగానే వస్తున్నట్లు తెలుస్తోంది. అలా తాజాగా పరదా మూవీ సక్సెస్ మీట్ నిర్వహించారు చిత్ర యూనిట్. ఈ సక్సెస్ మీట్ లో పాల్గొన్న అనుపమ పరమేశ్వరన్ ఇండస్ట్రీలోని కొంతమందిని టార్గెట్ చేస్తూ షాకింగ్ కామెంట్లు చేసింది. అనుపమ మాట్లాడుతూ..“కమర్షియల్ సినిమాల్లో 1000 తప్పులు ఉన్నా అస్సలు పట్టించుకోరు. కానీ పరదా లాంటి ఒక ప్రయోగాత్మక సినిమాని మాత్రం ప్రతి విషయంలో విమర్శిస్తూ ఉంటారు. కమర్షియల్ సినిమాలు వాళ్లకు నచ్చితే చాలు ఎన్ని తప్పులున్నా పట్టించుకోరు. కానీ పరదా లాంటి సినిమాను మాత్రం అన్ని విషయాల్లో విమర్శిస్తారు. ఎందుకంటే ఇది లేడీ ఓరియంటెడ్ మూవీ కాబట్టి.. ఈ సినిమా ఇలా ఉండాలి.. అలా ఉండాలి అని విమర్శిస్తారు. భూతద్దంలో పెట్టి మరీ చూస్తారు. అయితే అది ఓకే.. నేను దాన్ని తప్పు పట్టడం లేదు.కానీ కనీసం ఇలాంటి సినిమాలు చేసినందుకు అభినందిస్తే చాలు. వాళ్లు చేసిన కొత్త ప్రయోగాన్ని గుర్తిస్తే చాలు” అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది అనుపమ..పరదా వెనుక ఇంత కష్టమా? అనుపమ మాట్లాడిన మాటలను చాలామంది సమర్థిస్తున్నారు. ఎందుకంటే లేడీ ఓరియంటెడ్ సినిమాలను దర్శకత్వం వహించడానికి గానీ.. డిస్ట్రిబ్యూట్ చేయడానికి గానీ.. నిర్మించడానికి గానీ ఎవరు కూడా ముందుకు రారు.. ఇవన్నీ పరదా సినిమా సమయంలో అనుపమ ఫేస్ చేసింది.. కాబట్టే తన మనసులో ఉన్న విషయాన్ని ఈ సక్సెస్ మీట్ లో బయట పెట్టింది.. అంతేకాదు పరదా మూవీ షూటింగ్ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చివరికి ఆగస్టులో విడుదల చేసుకోవడానికి లైన్ క్లియర్ అయిందట. అందుకే అనుపమ తన బాధనంతా సక్సెస్ మీట్ లో బయట పెట్టుకుంది. పరదా మూవీ విశేషాలు.. పరదా మూవీ విషయానికి వస్తే.. అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్ పోషించగా.. దర్శనా రాజేంద్రన్, సంగీతలు కీలకపాత్రల్లో నటించారు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్టు 22న థియేటర్లలో విడుదలైంది.

# నెట్ ఫ్లిక్స్ లో సంచలనంగా మారిన స్పై థ్రిల్లర్!

: సినిమాల్ని మించి ఓటీటీ సిరీస్ లు, డాక్యుమెంటరీలు ఏ రేంజ్ లో సక్సస్ అవుతున్నాయో చెప్పాల్సిన పనిలేదు. వైవిధ్యమైన కంటెంట్ తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతున్నాయి. బయోపిక్ లు, స్పై థ్రిల్లర్లు, క్రైమ్ స్టోరీలకు ఓటీటీలో డిమాండిప్పుడు మామూలుగా లేదు. స్టార్ కాస్ట్ తో సంబంధం లేకుండా కంటెంట్ తో కొట్టుకెళ్లిపోతున్నాయి. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిలీజ్ అయిన ఓ వెబ్ సిరీస్ ఇప్పుడు ట్రెండింగ్ లో నిలిచింది. రికార్డు వ్యూస్ తో దూసుకుపోతుంది. .ఎక్కడ చూడొచ్చో తెలుసా? నెట్ ఫ్లిక్స్ డేటా ఆధారంగా ఈ సిరీస్ కు తొలి వారంలోనే అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఓటీటీలో మోస్ట్ వాచ్ బుల్ సిరీస్ గా నిలిచింది. ఇంతకీ ఏంటా సిరీస్ అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. ఆ సిరీస్ పేరు 'సారే జహాసే అచ్చా'. 1966లో జరిగిన విమాన ప్రమాదంలో ఇండియన్ లెజెండరీ శాస్త్రవేత్త హోమి బాబా మర ణంతో ఈ సిరీస్ ప్రారంభమవుతుంది. అటుపై 1971 ఇండియా-పాకిస్తాన్ యుద్ధంలో ఇద్దరు స్పైలు ఎదిగి న విధానం, 1992 స్కామ్ ను



వెలుగులోకి తేవడం..పాకిస్తాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ ను నాశనం చేయడం వంటి అంశాలతో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. మొత్తం ఆరు ఎపిసోడ్లు. ఒక్కోటి 40 నిమిషాల నిడివితో ఉంటుంది. ఇందులో ప్రతీక్ గాంధీ మెయిన్ లీడ్ పోషించారు. సన్నీ హిందూజ, సుహైల్ నాయర్, తిలోత్తమ షోమ్, అనూప్ సోనీ కీలక పాత్రల్లో మెప్పిం చారు. ఒక్కో ఎపిసోడ్ చూస్తున్నకొద్దీ చూడాలనిపించే ఫీల్ తీసుకొస్తుంది. స్టోరీ నేరేషన్ ఆద్యంతం ఆసక్తి కరంగా చెప్పుకొచ్చారు. సుహైల్ నయ్యర్ పాత్ర మరింత ఎగ్జైట్ మెంట్ ను తీసుకొస్తుంది. సహజ నటనతో ఆకట్టుకుంటాడు. పాత్రలో ఎక్కడా అతి అనిపించదు. అతడి పాత్ర ముగిసిన సిరీస్ కే హైలైట్ గా నిలుస్తుంది. ప్రతీ థ్రిల్లర్ సిరీస్ కు ఇలాంటి రోల్ ఒకటి అవసరం అనిపించేలా దర్శకుడు ఆ పాత్రను డిజైన్ చేసాడ నిపిస్తుంది. నయ్యర్‌తో పాటు, సన్నీ హిందూజా ఐఎస్ చీఫ్ రోల్ అంతే ఆసక్తికరంగా సాగుతుంది. ప్రతీక్ గాంధీ రోల్ ని సైతం డామినేట్ చేసాలా ఉంటాయి ఆ పాత్రలు. అప్ కమింగ్ ఎపిసోడ్స్ లో ఆ రోల్స్ సిరీస్ పై మరింత ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది. ఆసక్తిని రేకెత్తించే బీజీఎమ్ అంతే హైలైట్ అవుతుంది. సెజల్ షా, భావేష్ మండాలియా సంయుక్తంగా నిర్మించిన సిరీస్ కు సుమిత్ పురోహిత్ దర్శకత్వం వహించారు.

# వీకెండ్ బాక్సాఫీస్.. మహావతార్ తప్ప అన్నీ ఢమాల్!

ఎప్పటిలానే వీకెండ్ కంప్లీట్ చేసుకుని వీక్ డేస్ లోకి వచ్చేశాం. అయితే ఈ వారం చెప్పుకోదగ్గ సినిమా రిలీజ్ లు లేవు. పరిగణనలోకి యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ నటించిన పరదా సినిమా మాత్రమే తీసుకోవచ్చు. సోషల్ డ్రామాగా రూపొందిన ఆ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించగా, ఆగస్టు 22న రిలీజ్ అయింది. పరదా సినిమా కాన్సెప్ట్ కొత్తదే అయినా.. అనుకున్నంత స్థాయిలో ఆడియన్స్ ను మాత్రం ఆకట్టుకోలేకపోయింది.. పేలవమైన స్పందన మాత్రమే రాబట్టుకుంది. దీంతో ఈ వీకెండ్ బాక్సాఫీస్ చాలా సైలెంట్ గా ఉంది. ఎలాంటి సందడి లేదు. ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాతో పాటు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అదే సమయంలో ఇప్పటికే రిలీజ్ అయిన సినిమాలు థియేటర్స్ లో ఉన్నా.. అనుకున్న స్థాయిలో వసూళ్లు రాబట్టలేదు. మహావతార్ నరసింహ మిగతా చిత్రాలు.. అనుకున్నంతగా వసూల్ చేయలేదు. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ లీడ్ రోల్ లో నటించిన కూలీ మూవీ కలెక్షన్స్ లో పెద్దగా ఎలాంటి వృద్ధి కనిపించలేదు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ ప్రముఖ హీరో జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్ లో వచ్చిన వార్-2 మూవీ వసూళ్లు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యాయి. చిన్న మూవీగా విడుదలై పెద్ద విజయం సాధించిన యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ మాత్రం ఈ వీకెండ్ లో మంచి వసూళ్లు రాబట్టడం గమనార్హం. సినిమా రిలీజ్ అయ్యి చాలా రోజులు అవుతున్నా.. ఇప్పటికే సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తూ



దూసుకుపోతోంది. రూ.300 కోట్ల క్లబ్ వైపు పయనిస్తోంది. మరిన్ని రికార్డులు క్రియేట్ చేసేందుకు రెడీ అవుతోంది. మహావతార్ నరసింహ ప్రేక్షకులకు మొదటి ఎంపికగా నిలిచింది. నాలుగో వీకెండ్ లో కూడా సందడి చేయడం మామూలు విషయం కాదు.

# మధ్యాహ్న భోజన నిధుల దుర్వినియోగంపై విచారణకు డిమాండ్

జయశంకర్ భూపాలపల్లి.)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై ఆర్ డి ఓ స్థాయి అధికారితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కు వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల్లో జరుగుతున్న అవకతవకలపై 2018వ సంవత్సరం నుండి 2025 వరకు గల ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన మహాదేవపూర్ మండల వనరుల కేంద్రానికి చెందిన నిధులు ఎన్ని విడుదల అయిన వాటి గురించి వాటి వివరాలు పూర్తిస్థాయిలో ఖర్చు అయినాయా ఖర్చు చేసినట్లైతే వాటికి సంబంధించిన భౌతిక ఆధార ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అదేవిధంగా డిజిటలేషన్ లో భాగంగా వచ్చినటువంటి సాంకేతిక టివి, ఆధార్ కిట్లు, ప్రింటర్లు, ఎన్ని వచ్చాయి ఎన్ని వాడకలో ఉన్న, లేని వాటి వివరాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ వివరాలు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు సంబంధించిన 2018 నుండి 25 వరకు వచ్చినటువంటి బడ్జెట్ కి సంబంధించిన వివరాల కాపీ మరియు కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ ఎంస్ నుండి జమచేసిన పిపిఏ కాపీలు వాటి వివరాలు తెలియాలని అన్నారు. మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న, పనిచేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సిసిహెచ్ యొక్క జాబితా, వారి ఖాతాలతో సహా అలాగే ప్రభుత్వం చెల్లిస్తున్న భృతి వివరాల నకలు కాఫీలు మండల వనరుల కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది యొక్క విద్యార్హతలు మరియు హోదాతో కూడిన వివరాలు మరియు ఖాళీల వివరాలు అలాగే వారి యొక్క విధి నిర్వహణకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అంతే కాకుండా వృత్త్యంతర శిక్షణలో భాగంగా 01-05-2025 నుండి 30-05-2025 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి వచ్చిన నిధులు మరియు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నకలు ప్రతులు ఇవ్వగలరు. ఈ విద్యా సంవత్సర ప్రారంభంలో మహాదేవపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధులు దారి మళ్లించిన విషయాలపై వార్త పత్రికలలో వచ్చిన కథనాలకు సంబంధించి పై ఉన్నతాధికారులు స్పందించి ఆదేశించారా? ఒకవేళ విచారణకు ఆదేశించినట్లైతే విచారణ అధికారిగా ఎవరిని నియమించారు. ఒకవేళ విచారణ జరిగితే అట్టి విచారణలో వెలువడిన అంశాలకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. పైన తెలిపిన వివరాలు ఆర్ టి ఐ యాక్ట్ 2005, 6(1)ప్రకారం సదరు నకలు కాఫీలు ఇవ్వగలరని ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అదికారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ బానోతు నరేష్, జిల్లా సలహాదారులు గంట రాజయ్య, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, వేరుగు శంకర్ భూపాలపల్లి మండల చైర్మన్ కొర్రి శ్రీనివాస్,భూపాలపల్లి టౌన్ చైర్మన్ నాంపల్లి కుమార్, మహాదేవపూర్ మండల చైర్మన్ సంకె మధూకర్, మండల అడ్వైజర్ కారెంగుల బాబురావు, మండల కౌన్సిల్ మెంబర్ గడ్డం రాజు లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# లేడీడాన్ అరుణ ఫోన్‌లో గుట్టు

## రట్టు చేసేందుకు పోలీసుల యత్నం

నెల్లూరు,ఆగస్ట్25: జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు ద్వారా మరింత గట్టు రట్టు అయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనేది టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు చర్చ అయితే సాగుతోంది. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే అమె వల్ల బాధితులుగా మారిన వారు.. పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆడియో వీడియో రికార్డులతోపాటు- వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు- వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు- తెలుస్తోంది. అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు- వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు- ఒక చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కొనసాగుతోంది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు- తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీ-టె-యిల్‌ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు- తెలిస్తోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచూగా సంభాషణలు జరిపినట్లు- పోలీసులు గుర్తించారు. అతడు కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు- పోలీసులు కనుగొన్నారు.

# సైదాపూర్ మండలం రాయికల్ లో విషాదం...

## 8 నెలల బాలుడు ఆడుకుంటూ పోయి వ్యవసాయ బావిలో పడి మృతి

కరీంనగర్ : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ పసి బాలుడు వ్యవసాయ బావిలో పడి ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టించింది.గ్రామానికి చెందిన చిరాల వెంకటయ్య కావ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు. 18 నెలల కుమారుడు కౌశిక్ నంద ను తీసుకొని తల్లి కావ్య ఇంటి సమీపంలోని వ్యవసాయ పొలానికి వెళ్ళింది. కౌశిక్ ను పొలం గట్టు మీది వదిలి పొలంలోకి కావ్య వెళ్ళగా బాలుడు ఆడుకుంటూ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో పడ్డాడు. తల్లి కళ్ళ ముందే బాలుడు బావిలో పడడంతో కేకలు వేసింది. స్థానికులకు సమాచారం ఇవ్వడం తో గజ ఈతగాళ్లు బాలున్ని తీసే ప్రయత్నం చేశారు. బావిలో ఫుల్లుగా నీళ్ళు ఉండడంతో పంపులు పెట్టీ నీటిని తోడేసి బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు. కళ్ళముందే బాలుడు బావిలో పడి ప్రాణాలు కోల్పోవడంతో కన్నవారితో పాటు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదం అలుముకుంది.

# విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి.
- గణపురం మోడల్ స్కూల్, కళాశాల, బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే..
- మోడల్ స్కూల్, వసతి గృహాల్లో ఆహార పదార్థాలను పరిశీలించిన ఎమ్మెల్యే.
- .- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఆలస్యంగా పెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.

.జయశంకర్ భూపాలపల్లి.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల మరియు బీసీ బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు ఎమ్మెల్యే చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మంచినీటి కొరకు ఒక ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడగ్గా, వెంటనే సదరు గుత్తేదారుతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, వర్షానికి గ్రౌండ్లో నీరు నిలుస్తుందని, హాస్టల్లో ఫ్లోరింగ్ దెబ్బతిన్నదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో, ఎమ్మెల్యే ఈడబ్ల్యూఐడిసి ఏఈ కి ఫోన్ చేసి అవసరమైన ఎస్టిమేషన్లను రేపటికల్లా తయారుచేసి వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేలను కోరారు. అనంతరం చికెన్ ఇతర సరుకులను ఆలస్యంగా సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, అల్పాహారం, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం వరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించి, వంటలను రుచి చూశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు వడ్డించే బగారా రైస్ లో కొన్ని పదార్థాలు కలపకపోవడంతో ఎమ్మెల్యే వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు కావాలని ఎమ్మెల్యేను అడిగారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే...గణపురం మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు వైద్యాధికారిణి డాక్టర్ అనూష స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యాధికారిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, పెండింగ్ పనులకు సంబంధించి ఎస్టిమేట్స్ ను తయారు చేసుకుని రావాలని సంబంధిత శాఖ డీఈ ని ఎమ్మెల్యే ఆదేశించారు.

# ఉల్లిగడ్డల లారీ బోల్తా.. ముంబై హైవేపై 6 కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్



సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ శివారులో ఉల్లిగడ్డ లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. దీంతో ముంబై జాతీయ రహదారిపై ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి ఆదివారం రాత్రి ఉల్లిలోడుతో వెళ్తున్న లారీ ఇస్నాపూర్ వద్ద అదుపుతప్పి నేషనల్ హైవేపై డివైడర్‌ను ఎక్కించడంతో బోల్తాపడింది. దీంతో లారీలోని ఉల్లి బస్తాలు రహదారిపై పడిపోయాయి. సోమవారం మధ్యాహ్నం అవుతున్నప్పటికీ లారీని అక్కడి నుంచి తీయలేదు. మరోవైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నిదానంగా కదులుతుండటంతో ఓ అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. వాహనదారులు, యువత కలిసి డివైడర్‌పై నుంచి అంబులెన్స్‌ను రోడ్డు దాటించడంతో అది వెళ్లిపోయింది.

# డుమ్మా కొడితే ఊరుకునేది లేదు.. విద్యార్థిని బైక్‌పై స్కూల్‌కు తీసుకెళ్లిన ఉపాధ్యాయుడు

పిల్లలు పాఠశాలకు రాకపోతేనే.. వాళ్లు చదవకపోతేనే.. మాకు మాత్రం నెల తిరిగేలోపు జీతాలు వస్తున్నాయి కదా అని అనుకునే ఉపాధ్యాయులు ఉన్న ఈ రోజుల్లో.. బడికి రాని పిల్లల భరతం పడితూ వారిని చదువులమ్మ ఒడిలోకి చేర్చుతూ మిగతా పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు. డుమ్మా కొడితే ఊరుకునేది లేదు.. విద్యార్థిని బైక్‌పై స్కూల్‌కు తీసుకెళ్లిన ఉపాధ్యాయుడునర్సాపూర్: పిల్లలు పాఠశాలకు రాకపోతేనే.. వాళ్లు చదవకపోతేనే.. మాకు మాత్రం నెల తిరిగేలోపు జీతాలు వస్తున్నాయి కదా అని అనుకునే ఉపాధ్యాయులు ఉన్న ఈ రోజుల్లో.. బడికి రాని పిల్లల భరతం పడితూ వారిని చదువులమ్మ ఒడిలోకి చేర్చుతూ మిగతా పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జిఖఊూ) ఉపాధ్యాయుడు. స్కూల్‌కి డుమ్మా కొట్టే విద్యార్థుల పట్ల సింహస్వప్నంగా మారుతూ వారిని మంచి దారిలో నడిపిస్తున్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ఎనలేని శ్రద్ధను చూపిస్తూ గ్రామస్తుల నుండి ప్రశంసలను అందుకుంటున్నారు. పాఠశాలకు



రాకుండా గ్రామంలో తిరుగుతున్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా వాళ్ల ఇంటికి వెళ్లి విద్యార్థులను బడికి తీసుకుస్తున్నారు. అలాగే విద్యార్థులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. డుమ్మాలు కొడుతున్న విద్యార్థులను పాఠశాలలకు తీసుకొని పోయి చదువుకుంటే ఎలాంటి లాభాలు కలుగుతాయో వారికి అవగాహన కల్పిస్తూ చదువు పట్ల ఆసక్తిని పెంచుతున్నారు. ఇదే పాఠశాల మాదిరిగా మిగతా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహిస్తే వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని పలువురు భావిస్తున్నారు.

# పాకిస్థాన్‌కు వరద వార్నింగ్ ఇచ్చిన ఇండియా



న్యూఢిల్లీ: తావీ నదిలో వరదలు వచ్చే ప్రమాదం ఉన్నట్లు పాకిస్థాన్‌కు ఇండియా వార్నింగ్ ఇచ్చింది. ప్రస్తుతం పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండో, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేతలో ఉన్న విషయం తెలిసిందే. తావీ నది పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చే అవకాశం ఉన్నట్లు పాకిస్థాన్‌కు సమాచారం చేరవేసినట్లు ఓ కథనం ద్వారా తెలిసింది. అయితే ఈ పరిణామానికి చెందిన అధికారిక సమాచారం లేదు. సాధారణంగా వరదలకు చెందిన వార్నింగ్.. సింధూ జలాల కమిషనర్ చూసుకుంటారు. మే నెలలో రెండు దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల తర్వాత తొలిసారి ఇండియా, పాక్ కాంటాక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇస్లామాబాద్‌లో ఉన్న భారతీయ హై కమిషన్‌కు అలర్ట్ అంశాన్ని చేరవేశారు. భారత్ ఇచ్చిన సమాచారం ఆధారంగా పాకిస్థాన్ అధికారులు స్థానికులకు వరద వార్నింగ్ ఇచ్చారు.

# నిజామాబాద్‌లో జంట హత్యలు.. వివాహేతర సంబంధమే కారణమా?

నిజామాబాద్: నిజామాబాద్ జిలా మాక్లూరు మండలం ధర్మోరా(ఏ) గ్రామంలో జంట హత్యలు చోటు చేసుకున్నాయి. ఆదివారం రాత్రి నిజామాబాద్ పట్టణంలోని గౌతమ్ నగర్‌కు చెందిన జిలకర ప్రసాద్ తన స్నేహితుడితో కలిసి ధర్మోరా గ్రామంలో తనకు పరిచయం ఉన్న ఓ మహిళ ఇంటికి వెళ్లారు. అక్కడ మహిళ బంధువులకు ప్రసాద్‌కు మధ్య గొడవ జరిగింది. అది పెద్దది కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో



ప్రసాద్, అతని స్నేహితుడు మృతి చెందారు. జంట హత్యలతో గ్రావం ఉలిక్కిపడింది. పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఘటన అర్ధరాత్రి 2 గంటల సమయంలో జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడు ప్రసాద్‌పై అనేక చోరీ కేసులు ఉన్నాయి. ఈ హత్యలకు వివాహేతర సంబంధమే ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గుడ్‌న్యూస్ చెప్పిన ఫ్లిప్‌కార్ట్.. పండుగ సీజన్‌లో కొత్తగా 2 లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలు

ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ శుభవార్త చెప్పింది. రానున్న పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించింది. తన వార్షిక మెగా సేల్ 'ది బిగ్ బిలియన్ డేస్' కోసం దేశవ్యాప్తంగా కొత్తగా 2 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించింది.పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత దసరా, దీపావళి ఇలా వరుస పండుగలు ఉన్నాయి. ఏటా పండుగల సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను ప్రకటిస్తుందన్న విషయం తెలిసిందే. పండుగ సీజన్‌లో తక్కువ ధరకే పలు వస్తువులను సేల్‌కు పెడుతుంది. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేసేందుకు మానవ వనరులు అవసరం ఏర్పడుతుంది.అందుకోసం ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా దాదాపు 28 రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సోమవారం




ప్రకటించింది. 2.2 లక్షల సీజనల్ ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొంది.

# ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వండి

టిడిఆర్ బాండ్లు అర్హులైన వారికి ఇస్తున్నాం

గ్రామాలనుంచి వచ్చే ఆదాయం గ్రామాభివృద్ధికే ఖర్చు చేయాలి

శెట్టిపల్లి భూముల సమస్య త్వరలో పరిష్కారం

ఆదాయం పెంపుదలకు కొత్త లే అవుట్స్ ఏర్పాటు

పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



తిరుపతి(విజయసారథి):ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం ఉదయం తుడా కార్యాలయంలో నగరపాలక సంస్థ ,తుడా అధికారులతో అభివృద్ధి పనులు, ప్రజలకు కల్పించాల్సిన వసతులపై మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. తుడా టవర్స్ , ప్లాట్స్ , దుకాణాల పై వచ్చే అదాయ, వ్యయాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, వి.సి., జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ లో పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కార్మికులకు కల్పించాల్సిన వసతులపై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. టౌన్ షిప్ లను అభివృద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. తుడా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే నివేదికలను ఇవ్వకుండా వాస్తవాలను వివరించి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నెల్లూరు తరహాలో తిరుపతిలో కూడా రోడ్ల శుభ్రతకు స్వీపింగ్ మిషన్ లను వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కోసం స్థలాన్ని గుర్తించాలి

సీఎం పర్యటన కోసం ఎస్కే యూనివర్సిటీ వద్ద, రాప్తాడు మండల కేంద్రం వద్ద వద్ద స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం(విజయసారథి):గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సీఎం పర్యటన కోసం స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సీఎం పర్యటన కోసం అనంతపురం పరిధిలోని ఎస్కే యూనివర్సిటీ వద్ద (అనంతపురం - కదిరి జాతీయ రహదారి పక్కన), రాప్తాడు మండల కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు స్థల పరిశీలన చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల తహసిల్దార్లు మోహన్ రావు, విజయకుమారి, ఎస్సై విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలలుగా కమిషన్ చెల్లించడం లేదంటూ బోధన్ రేషన్ డీలర్ల ధర్నా



నిజామాబాద్(విజయసారథి):నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో రేషన్ డీలర్ల ధర్నా. రేషన్ డీలర్లకు గడిచిన 5 నెలల నుండి కమిషన్ చెల్లించకపోవడంతో బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది . అలాగే సబ్ కలెక్టర్ వికాస్ మహతో కి వినతి పత్రం అందివ్వడం జరిగింది ఇందులో బోధన్ డీలర్లు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరంపై సవాళ్లు మానండి

అంబటికి నిమ్మల చురకలు

స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి

భీమవరం,ఆగస్ట్25: పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అని వైకాపా నేత అంబటి రాంబాబు సవాల్ విసరడం సిగ్గుచేటని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అంబటి ఇరిగేషన్ మంత్రిగా ఐదేళ్ల పాటు పోలవరంను గోదావరిలో కలిపారని అన్నారు. దానిని పూర్తి చేయకుండా దాగుడుమూతలు ఆడారని అన్నారు. అంతేగాక నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అబద్ధాలు అతికినట్లు-చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండా ఆయన చేతులెత్తేశారన్నారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన అంబటికి పోలవరం గురించి అర్థం కాలేదని తేలిపోయిందని అన్నారు. మా పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న వాల్ కొట్టుకుపోయింది. ఉనికి కాపాడుకునేందుకే వైకాపా అడ్డదారులు తొక్కుతోందని నిమ్మల రామానాయుడు విమర్శించారు.

# జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

రైతులు పంటకు అవసరం మేరకు యూరియా వాడాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



నంద్యాల(విజయసారథి):జిల్లాలో రైతుల వంట పొలాల వినియోగార్థం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు వినియె ాగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో యూరియా నిల్వలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ....జిల్లాలో రైతుల అవసరం మేరకు 40,363 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యూరియా నిల్వల పర్యవేక్షణ కోసం జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, తహశీల్దార్లు ఆధ్వర్యంలో టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరు సిబ్బంది రైతు సేవా కేంద్రాలు, ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేసి ప్రతి రోజూ రిపోర్టు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రూ.2267/- విలువ చేసే యూరియాను రైతుల శ్రేయస్సు కోసం సబ్సిడీ రూపంలో రెండు వేల రూపాయలు తగ్గించి కేవలం రూ.267/- కు అందజేయడం జరుగుతోందన్నారు. యూరియా నిల్వలు జిల్లాకు వచ్చిన వెంటనే నమోదు చేయడంతో పాటు అమ్మకాలు జరిపిన వెంటనే రైతులలో ఈ-పాస్ యంత్రంలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అదే విధంగా ఐఎఫ్ఎంఎస్ సైట్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయడం ద్వారా జిల్లాకు అవసరం మేరకు నిల్వలు రావడం జరుగుతోందన్నారు.కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించి శాఖల వారీగా నెల వారీగా, త్రైమాసికంగా, సంవత్సర వారీగా పెండింగ్ ఉన్న నివేదికలను సంబంధిత శాఖల ఈరోజు సాయంత్రంలోగా అప్లోడ్ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛత అవార్డులకు సంబంధించి జిల్లా పరిధిలో ఉత్తమంగా నిర్వహిస్తున్న కార్యాలయాలను ఎంపిక చేసి 55 స్వచ్ఛ అవార్డులను ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా రాష్ట్రంలో ఇచ్చే అవార్డులకు కూడా సిఫార్సు చేయడం జరుగుతోందన్నారు. స్వచ్ఛ అవార్డులకు సంబంధించి ఎంపికైన వారికి చెకింగ్ చేయడంతో పాటు అక్టోబరు 2వ తేదీన అవార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు.

# కలిసికట్టుగా సోదర భావంతో పండుగలను జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

జిల్లా ప్రజలందరికి వినాయకచవితి పండుగలు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

మత పెద్దలతో శాంతియుత సమావేశం

సోషల్ మీడియా లో వచ్చే వదంతులు నమ్మవద్దు, షేర్ చేయవద్దు

సమస్యలుంటే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలి





కర్నూలు(విజయసారథి):సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ నెల 27 న వినాయక చవితి పండుగ, సెప్టెంబర్ 4 న వినాయక నిమజ్జనం పండుగలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శాంతియుత (పీస్ కమిటి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ముందస్తుగా జిల్లా ప్రజలందరికి వినాయక చవితి పండుగ తెలియజేసారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూముఖ్యమైన వినాయక విగ్రహాల వద్ద తాత్కలిక సిసి కెమెరాలను అమర్చుకునే విధంగా చూడాలన్నారు. ఖచ్చితంగా రాత్రివేళల్లో విగ్రహాల వద్ద ఒకరు కాపాలా ఉండే విధంగా ఉత్సవ కమిటి సభ్యులు చూడాలన్నారు. సిసికెమెరాలతోనే నేర నివారణ సాధ్యమవుతుందన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా అందరూ సహకరించాలన్నారు.ఇబ్బందులు కలిగించరాదన్నారు. పోలీసుల నిబంధలు పాటించాలన్నారు. కర్నూలు మతసామరస్యానికి స్ఫూర్తిగా నిలిచిందని కుల, మతాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. పుకార్లు, వదంతలను ప్రచారం చేయకూడదన్నారు, నమ్మవద్దన్నారు.సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్ ల పై జిల్లా పోలీసులు నిఘా ఉంచారన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ , సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, పార్థసారధి, విక్రమసింహా, నాగరాజా రావు, తబ్రేజ్, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, మత పెద్దలు,ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ సలాం, గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు వేణుగోపాల్, గోరంట్ల రమణ, మౌలానా అబ్దుల్ ఖదీర్,మిలాద్ కమిటి అధ్యక్షుడు మౌలానా సయ్యద్ షఫీ భాషా ఖాద్రి, జామియా మసీధు ధర్మకర్త భాసు మియా, టిడిపి మైనారిటీ లీడర్ షమిభాషా, ప్రతాపరెడ్డి , పూల రంగస్వామి, మద్దిలేటి, జోగయ్య శర్మ, అబ్దుల్ రజాక్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందాం

- మట్టి వినాయక ప్రతిమలను పంచిపెట్టిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కార్యక్రమంలో భాగస్వామ్యమైన పీసీబీ మెంబర్ పంచకర్ల సందీప్, జేసీ కె. మయూర్ అశోక్

విశాఖపట్టణం(విజయ సారథి):పర్యావరణానికి హాని చేయని విధంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యంతో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, జేసీ కె. మయూర్ అశోక్ లతో కలిసి కలెక్టర్ అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పొల్యూషన్ బోర్డులు జారీ చేసిన నిబంధనలను అందరూ పాటించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితంగా వేడుకలను నిర్వహించుకుందామన్నారు. విగ్రహాల తయారీ, అలంకరణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడొద్దని సూచించారు. పీవోపీ విధానంలో అలంకరణ, ఇతర ప్రక్రియలను నిర్వహించవద్దన్నారు.



చెరువులు, కాలువలు కలుషితం కాకుండా విగ్రహం పెట్టిన చోటే నిమజ్జనం చేసే విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. వాయు, శబ్ద, జల కాలుష్యం లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొందామని పీసీబీ మెంబర్, జిల్లా కలెక్టర్, జేసీ పిలుపునిచ్చారు. ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, పీసీబీ ఈఈ ముకుందరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి అర్బన్ లో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్




తిరుపతి(విజయసారథి):రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. సోమవారం స్థానిక తిరుపతి అర్బన్ లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారికి స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.ఈ స్మార్ట్ రైస్ కార్డు వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని పారదర్శకంగా నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. తిరుపతి జిల్లాల్లో 5, 80, 120 స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ రైస్ కార్డు లోని క్యూఆర్ కోడ్ కు స్కాన్ చేసి ఏ రోజు చౌక దుకాణం వెళ్లారు, ఏ సరుకులు తెచ్చుకున్నారు అన్ని వివరాలు తెలుసుకోవచ్చన్నారు. సాంకేతికత పరిజ్ఞానంతో కార్డు అనుసంధానమై ఉన్నందున దుర్వినియోగం చేసే అవకాశం ఉండదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ శేషాచలం రాజు, తహసిల్దారు సురేష్ బాబు, డిటి జయరాజ్ , ప్రజలు పాల్గొన్నారు.

# కమిటీ ఆమోదం మేరకు హథీరాంజీ మఠం భవనం కూల్చివేత పై పునరాలోచన

జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠం భవనం కూల్చివేతపై కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పురాతనమైన హథీరాంజీ భవనం కూల్చడం పై నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ప్రజా ప్రతినిధులు, దుకాణదారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠం భవనం ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. పరిశీలన అనంతరం పగుళ్ళు ఏర్పడిన ప్రాంతాలను తప్పనిసరిగా పునర్నిర్మాణం, కూల్చివేత పై మరోసారి కమిటీ నిర్ణయం మేరకు తగు పునరాలోచన తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచిగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ బోర్డు చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్,డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, మఠం ఏవో బాపిరెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com